వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 150 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | నవంబర్ 2024 | వెల : రూ 10/-



## 20-20 ఫార్మాట్‌లో రాజకీయాలు చేయాలి

- చంద్రబాబు, నితీశ్ లేకుంటే ఎన్డీఏ ప్రభుత్వమే లేదు
- కాంగ్రెస్ టెస్టు మ్యాచ్‌లు ఆడితే చాలదు
- భావోద్వేగాలు రెచ్చగొట్టడమే బీజేపీ పని
- ఉద్యమ సమయంలో కేసీఆర్‌కు ఫైనాన్స్ చేశా
- దాన్ని ఆయన పెట్టుబడిగా మార్చుకున్నారు
- జాతీయ మీడియా ఇంటర్వ్యూలో సీఎం రేవంత్

హైదరాబాద్

"దేశ సార్వత్రిక ఎన్నికల్లో ఈసారి 400 సీట్లు గెలుస్తాం అని ధీమా వ్యక్తంచేసిన బీజేపీ దారు ణంగా ఓడిపోయింది. కేవలం 240 సీట్లకు పరిమితమైంది. చంద్రబాబు నాయుడు, నితీశ్‌కుమార్ లేకుంటే ఎన్డీఏ -మిగతా 3లో



## నేడు జార్ఖండ్ తొలిదశ పోలింగ్

- పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు నేడే ఓటింగ్
- వయనాడ్‌లో అదృష్టం పరీక్షించుకుంటున్న ప్రియాంక

న్యూఢిల్లీ,

రెండు రాష్ట్రాలతో పాటు, పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. నేటినుంచే అంటే బుధవారం నవంబర్ 13న జార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికల తొలదశ పోలింగ్ జరగనుంది. తొలి విడత ఎన్నికల ప్రచారం సోమవారం -మిగతా 3లో



## బీఆర్ఎస్ కుట్రలను సహించేది లేదు

- కలెక్టర్‌పై భౌతిక దాడి దుర్మార్గపు చర్య
- అభివృద్ధిని అడ్డుకోవడమే బిఆర్ఎస్ లక్ష్యం
- అధికారం పోవడంతో ఉన్మాద చర్యలకు ప్రేరేపణ
- మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరిక

హైదరాబాద్,

గచర్ల ఘటన వెనక ఎవరున్నా వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. దీనివెనక బిఆర్ఎస్ నేతల హస్తం ఉందని తెలుస్తోందని, ఎవరున్నా.. ఎంతటి వారున్నా వదిలేది లేదని మంత్రి స్పష్ట చేశారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సీఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారం పోయిందనే ఆక్రోషంతో బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా అడ్డుకోవడం బీఆర్ఎస్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. అభివృద్ధి అవరోధకులుగా బీఆర్ఎస్ నేతలు

-మిగతా 3 లో



## పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు తీర్పు రిజర్వు

- పిరాయింపు ఎమ్మెల్యేల కేసులో ముగిసిన వాదనలు
- తీర్పును రిజర్వ్ చేసిన రాష్ట్ర హైకోర్టు

హైదరాబాద్,

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తీర్పును తెలంగాణ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. వాదనలు పూర్తి కావడంతో మంగళవారం తీర్పును రిజర్వులో పెట్టింది. దీంతో -మిగతా 3 లో

## అమృత్ టెండర్ల అవినీతిపై ఆధారాలున్నాయ్



- అర్హత లేకున్నా కంపెనీలకు కట్టబెడుతున్నారు
- కేంద్ర ప్రభుత్వ స్కీంలో అవినీతి ప్రధాని ఏం చేస్తున్నట్లు
- త్వరలోనే పొంగులేటి, రేవంత్ రెడ్డి పదవులు పోతాయ్
- రూ.8,888 కోట్ల పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలి
- రేవంత్‌రెడ్డిపై కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేశా

న్యూఢిల్లీ,

తెలంగాణ సీఎం రేవంత్ తనకు ఇష్టం వచ్చిన కంపెనీలకు అర్హత లేకున్నా టెండర్లు కట్టబెడుతన్నారని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, కుంభకోణాల్లో కూరుకుపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ -మిగతా 3లో



## శ్రీవారికి రూ. 4.82 కోట్లు ఆదాయం

తిరమల,

తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కేవలం ఒక కంపార్టుమెంట్‌లో మాత్రమే స్వామిదర్శనానికి వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 6 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 73,917 మంది భక్తులు దర్శించుకోగా 25,161 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తుల సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీక

-మిగతా 3 లో

## ఎపికి పెట్టుబడుల వెల్లువ

- రిలయన్స్ 65 వేల కోట్ల పెట్టబడులు
- 500 ఆధునిక బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు
- సిఎం చంద్రబాబు సమక్షంలో ఒప్పందం
- రిలయన్స్‌తో రెండున్నర లక్షల మందికి ఉపాధి
- అన్ని రకాలుగా సహకారం అందిస్తామన్న సిఎం చంద్రబాబు

అమరావతి,

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. వరుసగా భారీ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. మొన్నటికి మొన్న టాటా గ్రూప్ ఐటి సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. తాజాగా రిలయన్స్ మరో భారీ పెట్టుబడితో ముందుకు వచ్చింది. రూ.65 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు రిలయన్స్ ఎనర్జీ ముందుకు వచ్చింది. ఈ మేరకు సీఎం -మిగతా 3 లో





## కాలుష్య కోరల్లో చిక్కుకున్న ఢిల్లీ

అధ్వాన స్థితికి చేరుకున్న గాలిలో నాణ్యత

న్యూఢిల్లీ,

దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుంది. గత కొన్ని రోజులుగా ఇక్కడ వాయు కాలుష్యం తీవ్రస్థాయిలో ఉంది. గాలి నాణ్యత సూచీ అధ్వాన స్థితిలో నమోదవుతోంది. మంగళవారం ఉదయం కూడా గాలి నాణ్యత అధ్వానంగా నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో గాలి నాణ్యత 355గా నమోదైంది. అశోక్ విహార్ -మిగతా 3 లో



## పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దాలి

- -యువత ఈ సవాల్ ను స్వీకరించాలి
- -కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపు

హైదరాబాద్,

పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దే సవాల్‌ను స్వీకరించాలని, యువత ఈ దిశగా కృషిచేయాలని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్రీయ విద్యాలయాలు శక్తివంతమైన -మిగతా 3 లో

# మిస్ టీన్ యూనివర్స్‌గా ఒడిశా యువతి

హైదరాబాద్

ఈ ఏడాది మిస్ టీన్ యూనివర్స్ కిరీటాన్ని భారత్‌కు చెందిన తృష్ణా రే దక్కించుకున్నారు. ఇటీవల దక్షిణాఫ్రికాలోని క్లింబరీ వేదికగా ఈ పోటీలు జరిగాయి. ఇందులో పెరూ, దక్షిణాఫ్రికా, బ్రెజిల్, కెన్యా, పోర్చుగల్, నమీబియా, నెదర్లాండ్స్‌తో సహా వివిధ దేశాలకు చెందిన మోడళ్లు పాల్గొన్నారు. వీరందరినీ వెనక్కినెట్టి మిస్ టీన్ యూనివర్స్ కిరీటాన్ని 19 ఏండ్ల తృష్ణా రే సొంతం చేసుకున్నారు. పెరూకు చెందిన అన్నే థోర్సెన్, నమీబియాకు చెందిన ప్రెషియస్ ఆండ్రీలు రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. ఒడిశాకు చెందిన తృష్ణా రే కల్నల్ దిలీప్ కుమార్ రే, రాజశ్రీ రేల కుమార్తె. ప్రస్తుతం భువనేశ్వర్‌లో కేఐఐటీ యూనివర్సిటీలో ఫ్యాషన్ టెక్నాలజీ చదువుతున్నారు. గతేడాది ఏప్రిల్‌లో జరిగిన మిస్ టీన్ యూనివర్స్ ఇండియా పోటీల్లో విజేతగా



నిలిచిన ఈమె తాజాగా అంతర్జాతీయ వేదికగా జరిగిన పోటీలోనూ విజయం సాధించారు. ఈ పోటీలకు సంబంధించిన వీడియోను నిర్వాహకులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయగా.. పలువురు నెటిజన్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


# నెదర్లాండ్స్ రాయబారితో భేటీ



ఢిల్లీ: నెదర్లాండ్స్ రాయబారి మారిసా గెరార్డ్స్ రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. మంగళవారం నాడిక్కడ సీఎం క్యాంపు కార్యాలయంలో రేవంత్ రెడ్డిని మారిసా గెరార్డ్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో టీఎస్ఐఐసీ మేనేజింగ్ డైరెక్టర్(ఎండీ) విష్ణువర్ధన్ రెడ్డి, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు

# బంగాళాఖాతంలో అల్పపీడనం

-పలు జిల్లాలకు వర్ష సూచన



**అమరావతి,**

బంగాళఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం అల్పపీడనంగా రూపాంతరం చెందిందని.. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అల్పపీడన ప్రభావంతో పశ్చిమగోదావరి, వైఎస్సార్, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కృష్ణ, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షాలు దంచికొడతాయని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అలాగే కర్నూలు, అనంతపురం, సత్యసాయి జిల్లాలోని పలు ప్రాంతాల్లో అల్పపీడనం కారణంగా తేలికపాటి వర్షాలు పడొచ్చని అంచనా వేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. ఇప్పటికే నిండుకుండల్లా ఉన్న చెరువులు, నదులు, రిజర్వాయర్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని, సముద్ర తీర ప్రాంతాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు సూచించారు. వాతావరణ కేంద్ర హెచ్చరికల నేపథ్యంలో సహాయక బృందాలు.. ఎన్డీఆర్ఎఫ్ టీమ్ లను ప్రభుత్వం అప్రమత్తం చేసింది. .

# మత ప్రదేశాలను దుర్వినియోగం చేస్తున్నారు

-మత ప్రదేశాలను దుర్వినియోగం చేస్తున్నారు
-ప్రియాంకగాంధీపై ఈసీకి ఎల్‌డీఎఫ్ ఫిర్యాదు

తిరువనంతపురం

వాయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న యూడీఎఫ్ అభ్యర్థి, కాంగ్రెస్ నాయకులు ప్రియాంకగాంధీ వాద్రా ఎన్నికల ప్రచారానికి మత ప్రదేశాలను దుర్వినియోగం చేశారని ఎల్‌డీఎఫ్ ఆరోపించింది. ఈమేరకు ఈసీకి మంగళవారం ఎల్‌డీఎఫ్ వాయనాడ్ పార్లమెంటరీ కమిటీ ఫిర్యాదు చేసింది. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిందని కూడా ఫిర్యాదులో ఆరోపించింది. ఇందకు సంబందించిన వీడియోలు, ఫోటోలను కూడా ఫిర్యాదు జత చేసింది. ప్రియాంక గాంధీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 10న పల్లిక్కున్ను చర్చ్‌ను సందర్శించింది. అక్కడ ప్రత్యేక ప్రార్థనలు



చేశారు. ఈ కార్యక్రమంలో కేరళ పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే టి సిద్దికి, వాయనాడ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎన్‌డి అప్పచన్ తదితర నాయకులు కూడా పాల్గొన్నారు. ఇలాంటి చర్యలు ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని 'నిస్సందేహంగా ఉల్లంఘించడం', మతపరమైన మనోభావాలను ఎన్నికల ప్రయోజనం కోసం ఉపయోగించుకోవడంగా ఎల్‌డీఎఫ్ తన ఫిర్యాదులో పేర్కొంది.

# పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు సహకరించండి

ఢిల్లీలో విద్యుత్‌శాఖ మంత్రుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్



రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పో సెంటర్‌లో జరిగిన రాష్ట్రాలు, కేంద్రపాలిత రాష్ట్రాల విద్యుత్‌శాఖల మంత్రుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర విద్యుత్‌శాఖ మంత్రి మనోహర్‌లాల్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలోని విద్యుత్‌రంగ స్థితిగతులు, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు తొలిప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. దీనికోసం కేంద్రం నుంచి పలు రాయితీలు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇటీవల విదేశాల్లో పర్యటించి వచ్చిన అంశాలు, సాంకేతికత విషయాలను వివరించారు. డిప్యూటీ సీఎం వెంట ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫారూఖీ తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ డైరెక్షన్‌లో లగచర్ల ఫార్మా ఘటన

-దాడిలో బిఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి అనుచరుడు
-దాడికి పాల్పడేలా సురేశ్‌ను ప్రోత్సహించిన నరేందర్ రెడ్డి
-కెటిఆర్‌తో పలుమార్లు సంప్రదించిన నరేందర్ రెడ్డి
-దాడి ఘటనపై కూపీ లాగుతున్న పోలీసులు
-పరారీలో పట్నం అనుచరుడు సురేశ్
-ఘటనపై ఆరా తీసిన మంత్రి శ్రీధర్ బాబు
-రంగంలోకి దిగి వివరాలు సేకరిస్తున్న పోలీసులు

హైదరాబాద్,

ఫార్మా భూసేకరణ సందర్భంగా వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో కలెక్టర్, పలువురు అధికరాఉలపై దాడి బిఆర్ఎస్ కుట్రగా బయటపడుతోంది. దాడిలో పల్గొన్న వారంతా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. ఫార్మా కంపెనీ ఏర్పాటుకు అభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ దాడి వెనక బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి ప్రధాన అనుచరుడు బోగమోని సురేష్ హస్తం ఉన్నట్లు పోలీసులు తేల్చారు. ఉద్దేశ్యపూర్వకంగా అధికారులు, కలెక్టర్‌ను పక్కకు తీసుకెళ్లిన బోగమోని సురేష్.. గ్రామస్థులను ఉసిగొల్పి దాడికి పాల్పడినట్లు పోలీసులు కనుగొన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న బోగమోని సురేష్ దాడి జరగడానికి ముందు నరేందర్ రెడ్డితో 42 సార్లు ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసులు కనుగొన్నారు. అదే సమయంలో నరేందర్ రెడ్డి.. సురేష్‌తో మాట్లాడుతూనే కేటీఆర్‌కు ఫోన్లు చేసినట్లు తేల్చారు. బోగమోని సురేష్‌పై రేప్ సహా పలు కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడు. అతని కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.సోమవారం




అర్ధరాత్రి 28 మంది గ్రామస్థులను అదుపులోకి తీసుకుని పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా లగచర్లలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. లగచర్ల ఘటనపై సమగ్ర నివేదిక అందజేయాలని తెలంగాణ డీజీపీ జితేందర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో లా అండ్ ఆర్డర్ పరిస్థితి సమీక్షించాలని ఏడీజీ మహేష్ భగవత్‌ను డీజీపీ ఆదేశించారు. ఈ నేపథ్యంలో వికారాబాద్ కలెక్టర్‌పై దాడి ఘటన అనంతరం చోటు చేసుకున్న పరిణామాలను ఏడీజీ మహేష్ భగవత్ సమీక్షించారు. అనంతరం ప్రభుత్వానికి ఆయన సమగ్ర నివేదకను అందించనున్నారు. అందుకోసం ఇప్పటికే మహేశ్ ఎం భగవత్ వికారాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. అయితే ఈ దాడి ఘటనలో ఏడీజీ నివేదికే అత్యంత కీలకం కానుంది. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు చేపట్టే అవకాశాలున్నాయని తెలుస్తుంది. అలాగే దోషులపైన కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ప్రభుత్వం గట్టిగా నిర్ణయించినట్లు సమాచారం. అందులోభాగంగా మంగళవారం ఉదయం హైదరాబాద్‌లో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబుతో వికారాబాద్ జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఐజీ సమాశమయ్యారు. సోమవారం దాడి ఘటనపై వారి నుంచి మంత్రి శ్రీధర్ బాబు వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరోవైపు జిల్లా కలెక్టర్‌పై దాడి ఘటనలో.. బీఆర్ఎస్ నేతలతోపాటు పలువురిపై పోలీసులు ఇప్పటికే నాలుగు కేసులు నమోదు చేశారు. ఈ దాడి కేసులో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. లగచర్ల దాడిలో ప్రధాన నిందితులు సురేష్‌పై నమోదు అయిన కేసులను తొలగించేందుకు పట్నం నరేందర్ రెడ్డి కీలకంగా వ్యవహరించినట్లు పోలీసుల విచారణలో బహిర్గతమైంది. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం.. లగచర్ల, పోలేపల్లిలో 1350 ఎకరాల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. తొలుత ఫార్మా విలేజ్ ఏర్పాటు చేద్దామని ప్రభుత్వం భావించింది. దీనికి ఆయా గ్రామస్తుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆ క్రమంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకుంది. అందులోభాగంగా కారిడార్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అందుకోసం సోమవారం.. దుద్యాలలో అధికారులు గ్రామ సభ, ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. కార్యక్రమం కోసం ఉదయమే.. జిల్లా కలెక్టర్ ప్రతీక జైన్‌తోపాటు జిల్లాకు చెందిన ఉన్నతాధికారులు దుద్యాలకు వచ్చారు. కానీ గంట సేపే వేచి చూసినా.. ఆయా గ్రామస్తులు ఎవరు ఈ కార్యక్రమానికి హాజరుకాలేదు. ఇంతలో జిల్లా కలెక్టర్ వద్దకు స్థానిక బీఆర్ఎస్ నేత సురేశ్ వచ్చారు.

# టోక్యోలో మహాత్మాగాంధీ విగ్రహానికి స్పీకర్ నివాళి

**హైదరాబాద్**



జపాన్ దేశ పర్యటనలో భాగంగా బుధవారం టోక్యోలోని మహాత్మాగాంధీ విగ్రహానికి తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ ముదిరాజ్, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట ఇండియన్ ఎంబసీ సెక్రటరీ ఇన్ జపాన్ ఉన్నారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో జరిగిన 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అనంతరం స్టడీ టూర్‌లో భాగంగా న్యూజిలాండ్ దేశంలో పర్యటించారు. ఆ తర్వాత జపాన్‌కు చేరుకున్నారు.

# అనర్హులకు అమృత్ టెండర్లు

- అందుకే రద్దు చేశాం
-రూ.65 కోట్లు మిగిలాయి : మంత్రి కోమటిరెడ్డి

-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం పథకం అమృత్ టెండర్లను బీఆర్ఎస్‌లో హయాంలో అనర్హులకు ఇచ్చారని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విమర్శించారు. అందుకే వాటిని రద్దుచేసి తిరిగి టెండర్లు పిలిచామన్నారు. తద్వారా రూ. 65 కోట్లు మిగిలాయని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లో తనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ కేటీఆరే అనర్హులకు అమృత్ టెండర్లు కేటాయించారని ఆరోపించారు. వాళ్ల బంధువులకు అధిక రేటుకు ఇచ్చారని చెప్పారు. కేటీఆర్ ఢిల్లీ వెళ్లి చేసేది ఏమీ లేదన్నారు. జైలు తప్పించుకునేందుకు ఆయన ఢిల్లీ వెళ్లారని వ్యాఖ్యానించారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందన్నారు. చట్టానికి ఎవరూ అతీతులు కారని చెప్పారు. అమృత్ పథకంలో అక్రమాలకు పాల్పడ్డ కేటీఆర్, ఢిల్లీలో అమిత్‌షాను కలవడానికి వెళ్లారని చెప్పారు. వికారాబాద్ కలెక్టర్‌పై బీఆర్ఎస్ నేతలే దాడిచేశారని చెప్పారు. తప్పు చేసిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

# 20-20 ఫార్మాట్‌లో రాజకీయాలు చేయాలి

(మొదటి తరువాయి)

ప్రభుత్వమే లేదు. ఇది కేవలం బీజేపీ ఓటమి కాదు. కచ్చితంగా ప్రధాని మోడీ ఓటమి. ప్రతిదానికీ మోడీ ముద్ర వేశారు. మోడీ గ్యారెంటీ అని ప్రచారం చేశారు. ఆ గ్యారెంటీకి వారంటీ పూర్తయ్యిందని చెప్పడంలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఆపార్టీ 40 లోక్‌సభ స్థానాల నుంచి వంద స్థానాలకు పెరిగింది. దీన్నిబట్టి గెలిచిందీ, ఓడిందీ ఎవరో ప్రజలు అర్థం చేసుకోవాలి" అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలోని ఓ మీడియా సంస్థ మంగళవారం నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెప్పారు. పదేండ్లలో ప్రధాని మోడీ దేశ ప్రజల్ని ఎలా మోసం చేశారో గత ఎన్నికల్లో ప్రజలకు చెప్పగలి గామన్నారు. కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు వ్యతిరేకంగా పని చేసిందనీ, దాన్నీ ప్రజాక్షేత్రంలో పెట్టామన్నారు. భారత రాజ్యాంగం రద్దుకు మోడీ ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు, బీజేపీ రహస్య ఎజెండాను బయటపెట్టామని వివరించారు. బీజేపీ ఎన్నికలకు ముందు చెప్పే ఎజెండా, దాన్ని అసలు ఎజెండా వేర్వేరని తెలిపారు. కేవలం ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టి, తద్వారా రాజకీయ లబ్ది పొందాలనేదే ఆపార్టీ లక్ష్యమని చెప్పారు. కానీ కాంగ్రెస్ ఎజెండా ప్రజల ముందు ఆచరణలో ఉంటుం దన్నారు. కాంగ్రెస్ ప్రేమను పంచుతుందనీ, మణిపూర్ అల్లర్ల సమయంలో రాహుల్‌గాంధీ ఇదే విషయాన్ని ప్రస్తావిస్తే, బీజేపీ వాట్సాప్ యూనివర్సిటీ ద్వారా రకరకాల కామెంట్స్ చేసిందని గుర్తుచేశారు. ప్రజలు ఏం కోల్పోతున్నారో కాంగ్రెస్‌కు తెలుస న్నారు. అయితే ప్రస్తుత రాజకీయాల్లో టెస్టుమ్యాచ్ ఫార్మాట్‌లు చాలవనీ, 20-20 ఫార్మాట్ రాజకీయాలు అవసరమని అభిప్రా యపడ్డారు. ఈ స్థితిని కల్పించింది బీజేపీనే అని వివరణ ఇచ్చారు. బీజేపీ రాజకీయం ఉంచడం లేదా ఖతం చేసేయడం అనే తీరులో ఉంటుందని విమ ర్శించారు. కానీ కాంగ్రెస్ రాజకీయంలో మానవీయ స్పర్శ, మానవతా దృక్పథం ఉంటాయని స్పష్టం చేశారు. బీజేపీ వ్యాపార రాజకీయాలు చేస్తే, కాంగ్రెస్ తాత, తండ్రులను గుర్తుపెట్టుకొని, వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని వివరణ ఇచ్చారు. మహారాష్ట్ర, జార?ండ్ ఎన్నికల గురించి అడిగిన ప్రశ్నకు సీఎం రేవంత్‌రెడ్డి సూటిగా సమాధానం చెప్పారు. కుర్చీ కోసం విభజన రాజకీయాలు దేశానికి మంచిది కాదన్నారు. కానీ మోడీ మాత్రం దీనిగురించే ఆలోచిస్తారని విమర్శిం చారు. ఆయన హయాంలో ఏనాడూ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమీక్షలే లేవని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలో విభజన రాజకీ యాలు చెల్లవనీ, ప్రజలు కచ్చితంగా స్థానిక అంశాలు, ప్రజాసంక్షేమ కార్యక్రమా లపై ఆలోచనలు చేస్తున్నారన్నారు. గాంధీ కుటుం బం అనేక త్యాగాలు చేసిందని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కాంగ్రెస్‌లో గతానికి, ఇప్పటికీ తరాల అంతరం ఉందన్నారు. గతంలో అమ్మమ్మ, నానమ్మలు వంట చేసేంత వరకు రెండు మూడు గంటలు వెయిట్ చేసేవాళ్లమనీ, ఇప్పుడు అంత ఓపిక లేక స్విగ్గీలో అర్డర్ ఇస్తున్నామని ఉదహరించారు. రెండు నిమిషాల్లో ఆర్డర్ వస్తుంటే, అమ్మ, అమ్మమ్మ, నానమ్మలపై ఆధారపడేందుకు సిద్ధంగా లేమని అన్నారు. దేశంలోనూ స్విగ్గీ రాజకీయాలు ఎక్కువయ్యాయనీ, సరళీకరణ విధానాల అమలు తర్వాత సిద్ధాంతపరమైన రాజకీయాలు, ఆలోచనలు, అనుసంధానత తగ్గిపోయాయని వివరించారు. యువతరం కూడా తమకు ఎంత త్వరగా ఉద్యోగం వస్తుంది..ఎంత త్వరగా సంపాదిస్తాం అని ఆలోచిస్తున్నారనీ, దానికి తగినట్టే ఇప్పటి రాజకీయాలు కూడా మారాల్సిన అవసరం ఉందన్నారు. "మేం విద్యార్థులుగా ఉన్నప్పుడు మేమే వాల్ రైటింగ్ చేసేవాళ్లం. జెండాలు కట్టేవాళ్లం. ప్రదర్శనలకు వెళ్లేవాళ్లం. మా జేబులోని డబ్బులు ఖర్చుపెట్టుకొని పని చేసేవాళ్లం. కానీ ఇప్పుడు క్షేత్రస్థాయిలో ఏం జరుగుతోంది. ముఖ్యమంత్రిగా, మాజీ పీసీసీ అధ్యక్షునిగా నేను ఎక్కువగా చెప్పకూడదు. మీరే చెప్పండి. మీరే అర్థం చేసుకోండి. ఎందుకు అదంతా మారింది? దీనికి పూర్తి బాధ్యత బీజేపీదే" అని వివరించారు. బీజేపీ భావోద్వేగాలను రెచ్చగొట్టడం ద్వారా లబ్ది పొందుతున్నదంటూ ఎన్నికలకు ముందు పుల్వామా, అయోధ్య రామమందిరం వంటి ఏదో ఒక రూపం భావోద్వేగాలు రెచ్చగొడుతున్నారని ఉదహరించారు. బీజేపీకి జాతీయ ప్రయోజనాల కన్నా భావోద్వేగ రాజకీయాలు చేయడం బాగా తెలుసని విమర్శించారు.

# నేడు జార్ఖండ్ తొలిదశ పోలింగ్

(మొదటి తరువాయి)

సాయంత్రం 6గంటలతో నిలిచిపోయింది. తొలి దశలో రాష్ట్రంలోని 43 స్థానాలకు పోలింగ్ జరగనుంది. 683 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని 1.37 కోట్ల మంది ఓటర్లు నిర్ణయిస్తారు. 950 పోలింగ్ బూత్‌లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓట్లు వేయనున్నారు. పోలింగ్ సిబ్బందిని హెలిడ్రాపింగ్ ద్వారా 194 పోలింగ్ కేంద్రాలకు తరలించారు. దీనితో పాటు, కర్ణాటకలోని 3 అసెంబ్లీ స్థానాలు, మధ్యప్రదేశ్‌లోని బుద్నీ, విజయ్‌పూర్ అసెంబ్లీ స్థానాలు, అస్సాంలోని 5 అసెంబ్లీ స్థానాలు, రాజస్థాన్‌లోని 7 అసెంబ్లీ స్థానాలు, కేరళలోని చెలక్కర అసెంబ్లీ స్థానం, వాయనాడ్ లోక్‌సభ స్థానాలకు కూడా ఎన్నికల ప్రచారం ముగిసింది. కేరళలోని

వాయనాడ్ లోక్‌సభ, చెలక్కర అసెంబ్లీ స్థానాలకు ఇదేరోజు ఉప ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. రెండు చోట్లా నవంబర్ 13న పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాయనాడ్ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఆమె ముందు ఎల్‌డీఎఫ్ సత్యన్ మొకేరిని అభ్యర్థిగా నిలబెట్టారు. నవ్య హరిదాస్‌ను బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. వాయనాడ్‌లో ఎన్నికల ప్రచారం చివరి రోజున ప్రియాంక గాంధీ సుడిగాలి పర్యటన నిర్వహించారు. 35 సంవత్సరాలుగా ప్రచారం చేస్తున్నానని, అయితే ఇది తన జీవితంలో అత్యంత సంతోషకరమైన ప్రచారమని ప్రియాంక అన్నారు. వయనాడ్‌లో ఎక్కడికి వెళ్లినా, తనకు అపారమైన ప్రేమ లభించిందని, ప్రచారమంతా ప్రజల ప్రేమ తనలో శక్తిని నింపిందన్నారు. కేరళవాసుల గొంతుకగా పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని ప్రియాంక అన్నారు. కలిసిన ప్రతి వ్యక్తి తనకు స్ఫూర్తినిచ్చారని, వాయనాడ్‌లో భారతదేశ సౌందర్యాన్ని చూశానన్నారు. మా అన్నయ్యను విడిచిపెట్టడం బాధగా ఉన్నప్పటికీ, అంకితభావంతో వాయనాడ్ ప్రజల కోసం పోరాడటానికి ఇక్కడకు వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు ప్రియాంక. కర్ణాటకలోని షిగ్గావ్, చన్నపట్న, సండూర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సోమవారం సాయంత్రంతో అయా నియోజకవర్గాల్లో ప్రచారం ముగిసింది. షిగ్గాంలో 8 మంది, చన్నపట్నంలో 31 మంది, సండూర్‌లో 6 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. షిగ్గావ్ నుంచి మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై కుమారుడు భరత్‌ను బీజేపీ పోటీకి దింపింది. కాంగ్రెస్ అభ్యర్థి యాసిర్ అహ్మద్ ఖాన్ పఠాన్ పై భరత్ పోటీ చేస్తున్నారు. సండూర్‌లో బంగారు హనుమంత్‌ను బీజేపీ అభ్యర్థిగా నిలబెట్టింది. ఆయన కాంగ్రెస్‌కు చెందిన అన్నపూర్ణతో తలపడుతున్నారు. అదే సమయంలో ఎన్డీయే మిత్రపక్షం జేడీఎస్ చన్నపట్నం నుంచి నిఖిల్ కుమారస్వామిని బరిలోకి దింపింది. ఆయన కాంగ్రెస్ సీనియర్ నేత సీపీ యోగీశ్వర్‌తో తలపడనున్నారు. ఇకపోతే బుధవారమే నవంబర్ 13న మధ్యప్రదేశ్‌లోని బుద్నీ, విజయ్‌పూర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. దీనికి సంబంధించిన ఎన్నికల ప్రచారాన్ని సోమవారం సాయంత్రం 6 గంటలకు నిలిపివేశారు. విదిశా మాజీ ఎంపీ రమాకాంత్ భార్గవను బుద్నీ నుంచి బీజేపీ పోటీకి దింపింది. ఆయన ముందు కాంగ్రెస్ మాజీ మంత్రి రాజ్‌కుమార్ పటేల్ ఉన్నారు. విజయ్‌పూర్‌లో బీజేపీ అభ్యర్థి రాంనివాస్ రావత్ కాంగ్రెస్ సీనియర్ నేత ముఖేష్ మల్హోత్రాతో తలపడుతున్నారు. నవంబర్ 13న అస్సాంలోని 5 స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సోమవారం సాయంత్రంతో వీటిలో ప్రచారం నిలిచిపోయింది. ఉప ఎన్నికలు జరగనున్న స్థానాలు ధోలై (రిజర్వ్‌డ్), సిడ్లీ (రిజర్వ్‌డ్), బెహాలి, బొంగైగావ్ మరియు సంగురి. ఈ స్థానాలకు మొత్తం 34 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ధుబ్రీ ఎంపీ రకీబుల్ హుస్సేన్ కుమారుడు తంజీల్‌ను సంగురి స్థానానికి కాంగ్రెస్ పోటీ చేసింది.

# అమృత్ టెండర్ల అవినీతిపై ఆధారాలున్నాయ్

(మొదటి తరువాయి)

అన్నారు. రాష్ట్రానికి కేటాయించిన రూ.8,888 కోట్ల పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అమృత్ టెండర్ల అవినీతిపై అన్ని ఆధారాలున్నాయని చెప్పారు. సీఎంగా ఉండి రేవంత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. ఢిల్లీలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. అర్హత లేకపోయినా శోధా కంపెనీకి టెండర్లు కట్టబెట్టారని చెప్పారు. రూ.1,137 కోట్లకు సంబంధించిన పనులు ఆ కంపెనీకి ఇచ్చారన్నారు. 2021-22లో శోధా కన్‌స్ట్రక్షన్ నికర ఆదాయం రూ.2.2 కోట్లు మాత్రమేనని, అలాంటి కంపెనీకి రూ.800 కోట్ల టెండర్లు ఎలా చేస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టెండర్లు రద్దు చేయాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. అమృత్ పథకం టెండర్లకు సంబంధించి వెబ్‌సైట్‌లో వివరాలు లేవని, కేంద్రం స్కీమ్‌లో అవినీతి జరిగితే ప్రధాని మోదీ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోదీ స్వయంగా ఆరోపించారు. మరి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. రేవంత్ తన బావమరిదికి అమృతం పంచి.. కొడంగల్ ఫార్మాతో ప్రజలకు విషం ఇస్తున్నారని చెప్పారు. కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు అప్పగిస్తే అధికార దుర్వినియోగం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని వెల్లడించారు. ఆర్ఆర్ అంటే రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ట్యాక్స్ అని చెప్పారు. రాహుల్, కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంలా మారిందన్నారు. రాష్ట్రంలో తప్పులు జరుగుతున్నాయని ఆధారాలతో వివరాలు ఇస్తున్నామని తెలిపారు. అల్లుడి కోసం కొడంగల్‌ను బలిపెట్టే పరిస్థితి తలెత్తిందని చెప్పారు. అందుకే కొడంగల్‌లో తిరుగుబాటు మొదలైందన్నారు. రుణమాఫీ, రైతుబంధుకు డబ్బులు లేవంటున్నారు. మహారాష్ట్రలో సిగ్గులేకుండా రూ.300 కోట్ల తెలంగాణ సొమ్ముతో ప్రకటనలు ఇచ్చారని విమర్శించారు. పొంగులేటి కంపెనీకి రూ.4,300 కోట్ల పనులు అప్పగించారని చెప్పారు. రేవంత్ సర్కార్‌పై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

# ఎపికి పెట్టుబడుల వెల్లువ

(మొదటి తరువాయి)

చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ, రిలయన్స్ ఇండస్ట్రీస్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలో 500 ఆధునిక బయోగ్యాస్ ప్లాంట్‌లను రిలయన్స్ ఏర్పాటు చేయనుంది. రిలయన్స్ పెట్టుబడులతో రాష్ట్రంలో 2.5 లక్షల మందికి ఉపాధి కలిగే అవకాశం ఉంది. గత నెలలో రిలయన్స్ ఛైర్మన్ ముకేష్ అంబానీ, రిలయన్స్ క్లీన్ ఎనర్జీకి నేతృత్వం వహిస్తోన్న అనంత్ అంబానీని లోకేష్ ముంబయిలో కలిశారు. గ్రీన్ ఎనర్జీ, క్లీన్ ఎనర్జీ రంగాలకు ఏపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను మంత్రి వారికి వివరించారు. ఏపీలో పెట్టుబడులకు పూర్తిస్థాయి రోడ్ మ్యాప్‌తో మంగళవారం సీఎం చంద్రబాబు సమక్షంలో అవగాహన ఒప్పందం కుదిరింది. రిలయన్స్ సంస్థతో ఒప్పందం కుదరడంపై సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధిలో ఇవాళ చాలా ముఖ్యమైన రోజు అని పేర్కొన్నారు. ప్రాజెక్టు మూడేళ్లలో పూర్తి కావాలని.. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా సహకారం అందిస్తామన్నారు. ఒక్కో బయోగ్యాస్ ప్లాంట్‌ను రూ.131 కోట్లతో నిర్మిస్తారని చెప్పారు. 500 బయోగ్యాస్ ప్లాంట్లకు గాను రూ.65వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయని సీఎం చెప్పారు. ఈ భేటీలో సీఎం చంద్రబాబు, రిలయన్స్ కంపెనీ ప్రతినిధులు సుదీర్ఘంగా చర్చించారు. ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని చంద్రబాబు రిలయన్స్ ప్రతినిధులకు భరోసా కల్పించారు. అనంతరం ఏపీలో రూ.65 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ ఎనర్జీ గ్రూప్ అంగీకారం తెలిపింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు సమక్షంలో రిలయన్స్ ఎనర్జీ గ్రూప్, ఏపీ విద్యుత్ శాఖ మధ్య అగ్రిమెంట్ కుదిరింది. ఏపీలో రిలయన్స్ భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడంపై మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం సంతోషంగా ఉందన్నారు. ఏపీకి రూ.65 వేల కోట్ల మేజర్ ప్రాజెక్ట్ రావడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలోని యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. వీటితో పాటు త్వరలోనే మరిన్ని పెట్టుబడులు వస్తాయని పేర్కొన్నారు.

## పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు తీర్పు రిజర్వు

(మొదటి తరువాయి)

తెలంగాణ హైకోర్టు నిర్ణయంపై రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గతేడాది నవంబర్ నెలలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి ఆ తర్వాత అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. దీంతో ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి వెళ్లిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిలపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై షెడ్యూల్ ఖరారు చేయాలని అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు సింగల్ బెంచ్ ఆదేశాలను అసెంబ్లీ కార్యదర్శి డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేసే అధికారం న్యాయస్థానాలకు లేదని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో అసెంబ్లీ స్పీకర్ దాఖలు చేసిన పిటిషన్?పై సోమవారం (నవంబర్ 12) ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్?పై తీర్పును రిజర్వ్ చేసింది. దీంతో న్యాయస్థానం ఎలాంటి తీర్పు వెలువరిస్తుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## బీఆర్ఎస్ కుట్రలను సహించేది లేదు

(మొదటి తరువాయి)

తయారయ్యారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏ రోజు ఈ విధంగా వ్యవహరించలేదని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రగతికి పరిశ్రమలు ఎంతో ముఖ్యమని.. ఇందులో భాగంగానే ప్రభుత్వం పరిశ్రమలను ఏర్పాటు చేస్తుంటే బీఆర్ఎస్ అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకం ప్రకారమే కొందరు రైతులను రెచ్చగొట్టి కలెక్టర్‌పై భౌతిక దాడికి పాల్పడేలా చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ విధానాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఉపేక్షించమని తేల్చి చెప్పారు. కలెక్టర్‌పై దాడి ఘటనపై కచ్చితంగా సమగ్ర విచారణ చేస్తామని చెప్పారు. కలెక్టర్‌పై దాడి ఘటనలో కుట్రదారులెవరు.. తప్పుదోవ పట్టించి కలెక్టర్‌ను గ్రామంలోకి తీసుకెళ్లింది ఎవరనే దానిపై సమగ్ర విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరూ ప్రయత్నించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు, ప్రజలకు ఏమైనా అభ్యంతరం ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో చెప్పొచ్చని.. ఇలా అధికారులపై భౌతికి దాడులకు పాల్పడటం సరికాదని హితవు పలికారు. సమస్యలపై ప్రజాస్వామిక పద్ధతిలో ముందుకెళ్తున్నామన్నారు. రైతులను సభాస్థలికి రాకుండా కొందరు అడ్డగించారని.. దీంతో రైతుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుందామని కలెక్టర్ వెళ్లాడని.. ఈ క్రమంలోనే పథకం ప్రకారం అధికారులపై దాడి చేశారని చెప్పారు. అప్రజాస్వామికంగా దాడులు చేస్తే సహించమని గట్టిగా వార్నింగ్ ఇచ్చారు.

## శ్రీవారికి రూ. 4. 82 కోట్లు ఆదాయం

(మొదటి తరువాయి)

హుండీకి రూ. 4. 82 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఎస్.సత్య నారాయణ ప్రమాణం రాష్ట్ర దేవాదాయ శాఖ సెక్రటరీ, కమిషనర్ ఎస్.సత్యనారాయణ టీటీడీ ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యుడిగా తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయంలోని బంగారు వాకిలి వద్ద టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు.

## కాలుష్య కోరల్లో చిక్కుకున్న ఢిల్లీ

(మొదటి తరువాయి)

వద్ద 367, ద్వారకా సెక్టార్ 8 వద్ద 390, డీటీయూ వద్ద 366, జహంగిరిపురిలో 417, లోధి రోడ్డులో 313, ముండ్కాలో 404, నజఫ్‌గఢ్‌లో 355, నరేలాలో 356, ఆనంద్ విహార్‌లో 403, ప్రతాప్‌గంజ్‌లో 371, పూసాలో 320, ఆర్‌కే పురంలో 365, రోహిణిలో 415, షాదీపూర్‌లో 359, వివేక్ విహార్‌లో ఏక్యూఐ లెవల్స్ 385గా నమోదయ్యాయి. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తుండటంతో రాజధాని వాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. శ్వాస తీసుకోవడం వంటి అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రాజధానిలో కాలుష్య స్థాయిలు ప్రమాదకరంగా మారుతుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితికి దీర్ఘకాలిక పరిష్కారాన్ని చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. 'గత 25 ఏళ్లుగా ఢిల్లీలోనే ఉంటున్నాను. ఇటీవలే కాలంలో రాజధానిలో కాలుష్యం తీవ్రమవుతోంది. ప్రభుత్వం క్రాకర్స్‌పై మాత్రమే ప్రధానంగా దృష్టి పెడుతోంది. అయితే, దీనికి ప్రధాన కారణం సమీప రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడమే' అని కర్తవ్య పథ్ వద్ద వరుణ్ అనే వ్యక్తి అన్నారు. మరో ఢిల్లీ నివాసి అంకిత్ సచ్‌దేవా మాట్లాడుతూ.. రాజధానిలో సౌకర్యాల కోసం ప్రభుత్వానికి పన్నులు కడుతున్నామన్నారు. అయినప్పటికీ ఈ పరిస్థితి ఉందన్నారు. నగరంలో కాలుష్య నివారణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దాలి

(మొదటి తరువాయి)

మినీ ఇండియా లాంటివని, ప్రతీ పాఠశాల భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిబింబంగా నిలుస్తుందని కిషన్‌రెడ్డి అన్నారు. తిరుమలగిరి కేంద్రీయ విద్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన రాష్ట్రీయ ఏక్తా పర్వ్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఏక్ భారత్ శ్రేష్ట్ కార్యక్రమం కింద భిన్న సంస్కృతులను ఏకం చేసే కృషి జరుగుతుందని చెప్పారు. రాష్ట్రీయ ఏక్తా పర్వ్ లాంటి కార్యక్రమాలు దేశాన్ని సాంస్కృతికంగా ఏకం చేయడానికి దోహదం చేస్తాయన్నారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారటంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. 75 ఏళ్ల స్వాతంత్ర్యం÷-ర అనంతరం కూడా దేశంలో సాంస్కృతిక సమగ్రత పటిష్ఠంగా ఉందన్నారు. దేశ యువశక్తిని నైపుణ్యాలతో సుసంపన్నం చేయడానికి ఇలాంటి ఉత్సవాలు దోహదపడతాయన్నారు. దేశంలోని 25 రాష్ట్రాలకు చెందిన సాంస్కృతిక చరిత్రను ప్రతిబింబించే కళలు, ఆచార వ్యహారాలను ప్రతిబింబించే స్టాళ్లను ఆయా రాష్ట్రాల విద్యార్థులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి సంజయ్‌కుమార్, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ కమిషనర్ నిధి పాండే, హైదరాబాద్ రీజన్ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ సహాయ కమిషనర్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.


## సంపాదకీయం

# బజారు భాషపై తిరగబడాల్సిందే !

రాజకీయ నాయకులు ఉచ్ఛనీచాలు మరచి మాట్లాడుతున్నారు. దిగజారుడు భాషను ప్రయోగించి, రాజకీయాలను పూర్తిగా కలుషితం చేస్తున్నారు. ఎప్పుడు ఎలా మాట్లాడాలన్న హుందాతనం లేకుండా పోయింది. బహిరంగ సభల్లోనూ బజారు భాష వాడుతున్నారు. వాడూ,వీడూ..లుచ్చా లఫంగా లాంటి పదాలు ఉపయోగిస్తున్నారు. వారే కాకుండా వారి అనుచరగణం కూడా సోషల్ మీడియా వేదికగా జుగుప్సాకరంగా వ్యవహరిస్తునారు. హద్దూపద్దూ లేకుండా పోతోంది. ఈ క్రమంలో ప్రజలు ఇలాంటి వారిపై తిరగబడాలి. అలా మాట్లాడుతున్నప్పుడు ఎవ్వరైనా సరే నిలదీయం నేర్చుకోవాలి. పరస్పర విమర్శలతో ప్రజలను, సమస్యలను పక్కదారి పట్టించే కొత్త ఎత్తుగడ నేర్చుకున్నారు. తమ అవినీతి బయటపడకుండా చూసుకుంటున్నారు. గత పదేళ్ల కెసిఆర్ కుటుంబ పాలనలో ఎన్నో అవినీతి అక్రమాలు జోరుగా సాగాయి. ప్రజాధనం లూటీ అయ్యింది. విచారణు సాగుతున్నాయి. ఇందులో ఏ ఒక్కదానికీ సమాధానం లేదు. కానీ కెటిఆర్ లాంటి వారు బజారుభాషతో విమర్శలు గుప్పిస్తున్నారు. అవినీతి అంటూ రంకెలు వేస్తున్నారు. తానేమీ తక్కువ కాదన్నట్లుగా సిఎం రేవంత్ కూడా అలాంటి భాషనే వాడుతున్నారు. ఇలా ఎవరు వాడినా తప్పే. ఎపిలో జగన్ కూడా అలాగే అలవాటు చేసుకున్నారు. ఐదేళ్లపాటు కెసిఆర్ బాటలో రాష్ట్రాన్ని లూటీ చేశారు. అభివృద్ధిని పక్కన పెట్టి ప్రజల సొమ్ముతో సోకులు చేసుకున్నారు. ఇకపోతే ఈ రెండు పార్టీలకు చెందిన సోషల్ మీడియా ఉన్మాదులు మరింతగా రెచ్చిపోతున్నా. నాగరిక సమాజం ఆమోదించని విధంగా భాషతో విమర్శలు చేస్తున్నారు. ఎంతగా అంటే తల్లీచెల్లికి తేడా లేకుండా విమర్శలకు దిగుతున్నారు. అంతెందుకు జగన్ సొంత చెల్లెలు షర్మిలను లక్ష్యంగాచేసుకుని వైసిపి సోషల్ మీడియా దుర్మార్గులు చేస్తున్న కామెంట్లు చూస్తే..అలాంటి వారిని బహిరంగంగా ఉరితీయడమే సరైనదన్న భావన వస్తోంది. ప్రముఖుల ఇళ్లలోని ఆడవాళ్లను దూషించడానికి కూడా వెనకాడడం లేదు. జగన్ అధికారం లో ఉన్నా, విపక్షంలో ఉన్నా ఇదేతీరు కొనసాగుతోంది. ఉచ్ఛనీచాలు మరచి మహిళలను దారుణంగా కించపరుస్తున్న తీరుతో ఇప్పుడు ఎపిలో పోలీసులు కేసులు పెట్టి దొంగలను పట్టుకునే పనిలో పడ్డారు. జగన్ హయాంలో కావచ్చు, కెసిఆర్ హయాంలో కావచ్చు...అప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఇప్పుడు ఎపిలోకూటమి, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే బరితెగింపు కొనసాగింది. దీతో ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీకి చెందిన సోషల్ మీడియా ఉన్మాదులపై వేట మొదలైంది. ఐదేళ్ల తన పాలనలో చేసిన దుర్మార్గాలను మరచిపోయి జగన్ ఇప్పుడు నీతి వ్యాఖ్యలు వల్లెవేస్తున్నారు. తెలంగాణలో కూడా సోషల్ మీడియాలో అసంబద్ధ ప్రచరాలపై ప్రభుత్వం కఠినంగానే ఉంటోంది. నిజానికి పార్టీలు ఏవైనా, వ్యక్తులు ఎవరైనా బజారుభాష మాట్లాడితే ముందుగా ప్రజలు నిలదీయాలి. కేసులు పెట్టాలి. అలా మాట్లాడిన వారిని బొక్కలో తోసేదాకా పోరాడాలి. ప్రభుత్వంలో ఉన్నవారు సైతం హుందాగా సంయమనంతో ఉండాలి. భాషను దుర్వినియోగం చేయడం సరికాదు. ఇకపోతే సోషల్ మీడియా వ్యవహారం ఇప్పుడు ఎపిని కుదిపేస్తోంది. ఇంతకాలం ఓపిక పట్టిన కూటమి ప్రభుత్వం మేల్కొంది, మెల్లాగా దగుల్బాజీ పనులు చేస్తున్న వారిని గుర్తించి కేసులు పెడుతోంది. వైసీపీ సోషల్ మీడియా పూర్వ ఇన్‌చార్జి సజ్జల భార్గవ్ రెడ్డి మంగళవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. గుడివాడ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరారు. సీఎం చంద్రబాబు, కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమంలో అభ్యంతరకర పోస్టులు పెట్టారని,సజ్జల భార్గవ్ రెడ్డి ఆదేశాలతో ఆ పోస్టులు పెట్టానని విచారణలో ఖాజాబాబా వెల్లడించారు. ఇకపోతే మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంతగడ్డ పులివెందులలో పోలీసులు వైసీపీ సోషల్ మీడియా సైకోల తీగలాగు తున్నారు. పోలీసులు వరుసగా వైసీపీ నేతలపై కేసులు నమోదు చేస్తున్నారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డితో పాటు వైసీపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌లపై ఎస్సీ, ఎస్టీ కేసులను పోలీసులు నమోదు చేశారు. నిందితులు ఇద్దరి కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. ఇప్పటికే సజ్జల భార్గవ్ రెడ్డి, అర్జున్ రెడ్డిలపై పులివెందుల పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. మరోవైపు ప్రభుత్వ ఆదేశాల మేరకు వైసీపీ సైకో ఫ్యాక్టరీపై ఉక్కుపాదం మోపేందుకు ఏపీ పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందుకోసం సైబర్ నిపుణులతో స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వ పెద్దలు, మహిళా మంత్రులు, వారి కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఫేక్ ఐడీలతో పోస్టులు పెట్టినా గుర్తించి పట్టుకునే విధంగా సాంకేతికతను వియోగిస్తున్నారు. అందుకు సంబంధించిన ప్రత్యేక టీమ్‌లను రంగంలోకి దింపారు. జిల్లాలోని రాజకీయ పార్టీలు, సామాజిక వర్గాలకు చెందిన సోషల్ మీడియా గ్రూపులపై నిరంతరం నిఘా ఏర్పాటు చేశారు. ఇప్పటికే తప్పుడు ప్రచారం చేసిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు, సానుభూతిపరు లను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ వర్రా రవీంద్రరెడ్డిని పోలీసులు మంగళవారం ఉదయం 5 గంటలకు కడప రెండో అదనపు మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం రవీందర్‌రెడ్డికి జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. ఇవన్నీ ప్రస్తుతం కనిపిస్తున్న కేసులు. ఇక విదేశాల నుంచి తెలంగాణ నేతలపై పోస్టులు పెడుతున్న సంఘటనలు ఉన్నాయి. వీరిని కూడా బోనెక్కిస్తే తప్ప మార్గం లేదు. బజారు భాషను వాడినా, సోషల్ మీడియా వేదికగా ఇష్టం వచ్చినట్లుగా పోస్టులు పెట్టినా కఠిన చర్యలు తీసుకుంటేనే పరిస్థితి అదుపులోకి రాగలదు.

# బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం

రష్యా దేశపు పట్టణం కజన్‌లో బ్రిక్స్ దేశాల శిఖరాగ్ర సమావేశం అక్టోబర్ 22 నుండి 24 వరకు జరిగింది. ఈ చారిత్రాత్మక సమావేశం "భాగస్వామ్య దేశాలు" అనే ఒక కొత్త ప్రాతిపదికన 13 దేశాలను కలుపుకోడానికి ఆమోదం తెలిపింది. ఆ దేశాలు బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా)లో పూర్తి స్థాయి సభ్యత్వం పొందే క్రమంలో ఇది తొలి మెట్టు అవుతుంది. ఆ 13 దేశాలలో బొలీవియా, క్యూబా ఉన్నాయి. సామ్రాజ్యవాదుల పెత్తనం నుండి తమ తమ దేశాల స్వాతంత్ర్యాన్ని కాపాడుకోడానికి ప్రయత్నిస్తున్న దేశాలపై అమెరికా నాయకత్వంలో సామ్రాజ్యవాద దేశాలు ఏకపక్షంగా అమలు చేస్తున్న ఆంక్షలను ఈ సమావేశం వ్యతిరేకించింది. ఐఎంఎఫ్ కు, అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థకు సంస్కరణలు ప్రతిపాదించింది. డాలర్ ఆధిపత్యాన్ని అధిగమించవలసిన ఆవశ్యకతను, అధిగమించడానికి చేపట్టవలసిన చర్యలను కజన్ ప్రకటన క్లుప్తంగా తెలిపింది. ఇందుకు సంబంధించిన వివరాలు రష్యన్ ప్రభుత్వ సంస్థలు తమ తమ పత్రాలలో వివరంగా ప్రస్తావించాయి. ఇవన్నీ మనం ఆహ్వానించవలసిన ముఖ్యమైన పరిణామాలు. ఐతే, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యు.టి.వో), ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ వంటి సంస్థల పట్ల బ్రిక్స్ అవలంబించిన వైఖరిలో ఉన్న మౌలికమైన పరిమితులను మనం ఎంతమాత్రమూ విస్మరించకూడదు. ఈ సంస్థలలో మరింత ఎక్కువ భాగస్వామ్యం ఇతర దేశాలకు కల్పించాలనే వైఖరిని బ్రిక్స్ తీసుకుంది. కాని అంతమాత్రం చేతనే మూడవ ప్రపంచ దేశాల సమస్యలు తీరిపోవు. బ్రిక్స్ అనేది భిన్న స్వభావం కల దేశాల కూటమి. దానికి అనేక పరిమితులు ఉన్నాయి. అందుచేత అది ఏదో విప్లవాత్మకమైన ఎజెండాను చేపట్టగలదని మనం ఆశించజాలం. ఎటువంటి ఎజెండాను చేపడితే అది విప్లవాత్మకమైన మార్పులకు దారి తీయగలదు అన్న అంశాన్ని నేనిక్కడ ప్రస్తావించదలిచాను. ప్రపంచ వాణిజ్య సంస్థ, ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ వంటి సంస్థలన్నీ ప్రస్తుతం సామ్రాజ్యవాద దేశాల పెత్తనంలో కొనసాగుతున్నందువల్లనే వాటి ప్రకటిత లక్ష్యాలు నెరవేరడం లేదని, వాటిలో ఇతర దేశాలకు కూడా తగిన ప్రాతినిధ్యం కల్పిస్తే పరిస్థితిని చక్కదిద్దవచ్చునని భావించి బ్రిక్స్ దేశాలు కజన్‌లో ప్రకటన రూపొందించాయి. ఐతే, ఈ అంతర్జాతీయ సంస్థలు అనుసరించే విధానాల్లో ఉన్న లోపాలను ఇతర దేశాల భాగస్వామ్యంతో చక్కదిద్దవచ్చునని భావించడం సరైనది కాదు. ఈ సంస్థల సారాంశమే తప్పుడు లక్ష్యాలతో కూడినటువంటిది, అందుచేత వాటిని ఎవరు నిర్వహించినా ఆ నిర్వహణ లోపభూయిష్టంగానే ఉంటుంది. గుత్త పెట్టుబడిదారీ విధానం వలన,



కార్టెల్స్ వలన కార్మికులు ప్రస్తుత వ్యవస్థలో దోపిడీకి గురౌతున్నారని, వాటి వరకూ నిషేధించి, తతిమ్మా స్వేచ్ఛా మార్కెట్ విధానాలను అమలు చేస్తే కార్మికులపై సాగే దోపిడీని నిర్మూలించవచ్చునని భావించడం ఎంత పొరపాటో, అంతర్జాతీయ సంస్థల పట్ల బ్రిక్స్ అనుసరిస్తున్న వైఖరిదీ అంతే పొరపాటు.

ప్రపంచ వాణిజ్య సంస్థనే ఉదాహరణగా తీసుకోండి. సంపన్న దేశాలు తమ తమ మార్కెట్లను రక్షణాత్మక చర్యలతో నియంత్రిస్తూ ప్రపంచ వాణిజ్య సంస్థ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నాయని కజన్ ప్రకటన పేర్కొంది. ఈ విధంగా వ్యవహరించడం వలన మూడవ ప్రపంచ దేశాలు వివక్షతకు గురవుతున్నాయని ప్రకటించింది. డబ్ల్యు.టి.వో లో ఇతర దేశాల ప్రాతినిధ్యం మెరుగుపడితే ఈ వివక్షత లేకుండా చూడవచ్చునని తెలిపింది. ఐతే, డబ్ల్యు.టి.వో ఏర్పడడానికి ప్రాతిపదిక స్వేచ్ఛా వాణిజ్య సూత్రం. ఈ సూత్రమే తప్పు. మార్కెట్‌లో మొత్తంగా చూసినప్పుడు డిమాండ్‌కు ఎన్నడూ కొరత ఉండదు అన్న 'సే' సూత్రం మీద స్వేచ్ఛా వాణిజ్య సిద్ధాంతం ఆధారపడింది. డిమాండ్‌కు కొరత ఉండదు గనుక మార్కెట్ల కోసం పోరాటం అనే ప్రశ్నే ఉత్పన్నం కాదని ఈ సిద్ధాంతం భావిస్తుంది. ప్రతీ దేశమూ పూర్తి స్థాయిలో ఉద్యోగాలను కల్పిస్తుందని, పూర్తి స్థాయిలో తన వనరులను వినియోగంలోకి తెస్తుందని భావిస్తుంది. స్వేచ్ఛా వాణిజ్యం అమలు చేయక ముందు గాని, అమలైన తర్వాత కాని ఈ స్థితిలో ఏ మార్పూ ఉండదని అంటుంది. ఆ యా దేశాలు ఏయే సరుకులు ఉత్పత్తి చేయాలన్న అంశం మాత్రమే అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా మారుతుందని స్వేచ్ఛా మార్కెట్ సిద్ధాంతం చెప్తుంది.


ఇది పెట్టుబడిదారీ విధానపు వాస్తవికతతో బొత్తిగా సంబంధం లేని అర్ధరహితమైన అవగాహన. ఆర్థికంగా బలహీనమైన మూడవ ప్రపంచ దేశాలను స్వేచ్ఛా వాణిజ్యంలోకి నెట్టడమంటే వాటిని మనుగడ కోసం సాగే తీవ్రమైన పోటీలోకి దించడమే. దాని ఫలితంగా వాటి మధ్య పరస్పర సహకారం అందించుకునే అవకాశం దెబ్బతినిపోతుంది. డబ్ల్యు.టి.వో సిద్ధాంతాన్ని ఆచరణలో పెడితే అది వివిధ దేశాల నడుమ సహకారాన్ని పెంపొందించడం కాకుండా వాటి మధ్య పీకలు తెగ్గోసుకునేంత తీవ్రమైన పోటీ నెలకొంటుంది. ఏ దేశమూ రైతులకు మద్దతు ధరలు అమలు చేయకూడదన్నది డబ్ల్యు.టి.వో నిబంధనలలో ఇంకొకటి. దీనిని భారతదేశం అమలు చేస్తుందా లేక ఉల్లంఘిస్తుందా అన్నది పక్కన పెడితే ఇన్‌పుట్ సబ్సిడీలు అమలు చేయకూడదని, దాని వలన స్వేచ్ఛా మార్కెట్‌లో కొన్ని దేశాలు తక్కినవాటికన్నా ఎక్కువ ప్రయోజనం పొందుతాయని, పండిన పంట విలువ మీద ఆధారపడి కొంతమేరకు సబ్సిడీ ఇవ్వవచ్చునని డబ్ల్యు.టి.వో అంటుంది. స్వేచ్ఛా మార్కెట్ 'సామర్థ్యాన్ని' ఇన్‌పుట్ సబ్సిడీలు దెబ్బ తీస్తాయని అది అర్థం లేని వాదన చేస్తుంది. అంతర్జాతీయ వాణిజ్యం అంతా డాలర్ కరెన్సీలోనే నడుస్తోందని, దానిని మార్చి అంతర్జాతీయ వాణిజ్యం ఆ యా దేశాల జాతీయ కరెన్సీల ద్వారా జరపాలని బ్రిక్స్ దేశాల ప్రకటన పేర్కొంది. డాలర్ పెత్తనాన్ని లేకుండా చేయాలన్న లక్ష్యం మంచిదే. కాని అది మాత్రమే సరిపోదు. దానితోబాటు ద్రవ్య పెట్టుబడి ఆధిపత్యాన్ని కూడా తొలగించాలి. ఇది జరగాలంటే కనీసం మూడు షరతులు నెరవేర్చాలి. మొదటిది: అంతర్జాతీయ వాణిజ్యంలో లోటు ఖాతాలు ఉన్న దేశాల ఖాతాలను సర్దుబాటు చేయడం బదులు మిగులు ఖాతాలు ఉన్న దేశాల ఖాతాలను సర్దుబాటు చేయాలి. అప్పుడే ఖాతాలలో ప్రస్తుతం ఉన్న అసమానతలు తొలగిపోతాయి. రెండవది: ఈ అసమానతలు తొలగిపోయే వరకూ మిగులు ఖాతాలు ఉన్న దేశాలు లోటు ఖాతాలు ఉన్న దేశాల నుంచి అందవలసిన మొత్తాలను వసూలు చేయకుండా నిలిపివేయాలి. మూడవది: బకాయి ఉన్న రుణాలను చెల్లు వేసే పేరుతో ఒక దేశం ఆస్తులను వేరొక దేశానికి బదలాయించకూడదు.

వాణిజ్య ఖాతాలో మిగులు ఉన్న దేశాల ఖాతాలు సర్దుబాటు చేయడం అంటే ఆ దేశం తన ఎగుమతులను పెంచే బదులు దేశీయ వినియోగాన్ని పెంచాల్సి వుంటుంది. అప్పుడు లోటు ఖాతా ఉన్న దేశాల ఎగుమతులు పెరిగే అవకాశం ఉంటుంది. దేశీయంగా వాటి వినియోగం పెరగకపోయినా ఎగుమతులు పెరిగే అవకాశాలు విస్తరిస్తే ఆ దేశంలో ఉత్పత్తిని పెంచవలసి వస్తుంది. దానివలన ఆ దేశంలో ఉపాధి అవకాశాలు పెరిగి అది దేశీయ డిమాండ్ కూడా పెరగడానికి దోహదపడుతుంది.

# కశ్మీరం ఎటు వెళుతోంది?

చరిత్రను విస్మరించటం మనకు కొత్తకాదు. చరిత్రను తవ్వితీయటమూ వింతకాదు. అలా తవ్వితీయటం మనల్ని ఒక్కోసారి నిర్ఘాంతపరుస్తుంది. నిశ్చేష్టులను చేస్తుంది. ఆగ్రహాన్ని పుట్టిస్తుంది. ఆవేశాన్ని రగుల్చుతుంది. ఆవేదన పొంగేలా చేస్తుంది. నిశ్చితాభిప్రాయాల్ని తలకిందులు చేస్తుంది. ఇంత గాఢ భావోద్వేగాలను కలిగించే చరిత్రను ఒకపట్టాన విస్మరించలేం! నిత్యం ఏదోరకంగా రగిలిపోయే కశ్మీర్‌పై ఇలా తవ్వితీసిన చరిత్ర ఒకటి ఇటీవల జనం ముందుకు వచ్చింది. కశ్మీర్‌టైమ్స్ పత్రికకు ఎగ్జిక్యూటివ్ ఎడిటర్‌గా ఉన్న ప్రముఖ జర్నలిస్టు అనురాధ భాసిన్ 'ఎ డిస్‌మాంటల్డ్ స్టేట్' అనే పేరుతో రాసిన చరిత్రను విస్మరిద్దామనుకున్నా విస్మరించలేం! ఆర్టికల్ 370 రద్దుకు ముందూ తర్వాతా కశ్మీర్‌లో జరిగిన పరిణామాలపై ఇప్పటివరకూ వినిపించని కథ వినిపిస్తున్నానంటూ సాహసోపేతంగా ఎన్నో ఘటనలను కళ్లముందుంచారు. విస్మరించలేని భావనాశక్తితో ఒక రచన ఊగిపోతే దాంతో విభేదించే శక్తులూ ఉంటాయి. భిన్న ప్రయోజనాలు కాంక్షించే జన సమూహాలున్న సమాజంలో దేన్నీ ఒక దృష్టితో చూడటం అసాధ్యం. అందుకే కశ్మీర్‌పై ఏకాభిప్రాయం రావటం కష్టం! ఏకాభిప్రాయం అసాధ్యమైనా ఉన్న అభిప్రాయాల్లో న్యాయబద్ధమైనవి లేకుండా పోవు. అక్కడి ప్రజలకు సాంత్వన ఇచ్చేవి ఉండకుండా పోవు. హింసను చల్లార్చే మార్గాలను సూచించేవి కనిపించకుండా పోవు. అవేమిటో తెలుసుకోటానికి భాసిన్ రచన ఖచ్చితంగా తోడ్పడుతుంది జమ్మూకశ్మీర్‌కు స్వయంప్రతిపత్తి కలిగించే ఆర్టికల్ 370ని రాజ్యాంగంలో పొందుపరచటం చారిత్రక మహాపాపంగా పరిగణించే ధోరణి ఇప్పుడు ప్రబలంగా ఉంది. ఎటువంటి మినహాయింపుల్లేకుండా సాధారణ




రాష్ట్రస్థాయినే కశ్మీర్‌కు ఆనాడు కల్పించి ఉంటే 75 ఏళ్లనాడే సమస్య సమసిపోయేదని రాజకీయంగా ఎంతైనా వాదించొచ్చు. కానీ జమ్మూకశ్మీర్.. భారత్‌లో విలీనమైన ఆనాటి చరిత్రనూ, అప్పటి పరిస్థితులనూ దృష్టిలో పెట్టుకుంటే దాన్ని అంగీకరించటం తేలిక కాదు. కశ్మీర్‌పై వచ్చిన ప్రామాణిక చరిత్రలన్నీ దీన్నే చెబుతాయి. ఆనాటి జమ్మూకశ్మీర్ మహారాజు హరిసింగ్ ప్రేమతో తన రాజ్యాన్ని భారత్‌లో విలీనం చేయలేదు. పాకిస్థాన్ ప్రోద్బలంతో శ్రీనగర్‌ను చుట్టుముడుతున్న ఆక్రమణదారుల నుంచి రక్షించుకోటానికే భారత్ సైనిక సహాయాన్ని అర్థించారు. సాంకేతికంగా ఆనాటికి వేరే రాజ్యంగా ఉన్న జమ్మూకశ్మీర్‌కు ఆ సాయాన్ని చేయలేమనీ, తమతో విలీనమైతే అందుకు ముందుకు వస్తామని భారత్ తేల్చిచెప్పటంతో గత్యంతరం లేక హరిసింగ్ అంగీకరించారు. విలీనపత్రంపై సంతకం చేసినా పలుషరతులు పెట్టారు. రక్షణ, విదేశీ, కరెన్సీ, కమ్యూనికేన్స్ మినహా మిగతా అన్ని విషయాలపై భారత ప్రభుత్వం చేసే ఏ చట్టానికైనా తన ఆమోదం ఉండాలని స్పష్టంచేశారు. ఈ షరతుల నేపథ్యంలోనే ఆర్టికల్ 370 వచ్చింది. జమ్మూకశ్మీర్‌లో శాశ్వత నివాసితులు ఎవరన్నది నిర్దేశించటానికి వీలు కలిగించే ఆర్టికల్ 35ఏను కూడా రాజ్యాంగంలో ఆ నేపథ్యంలోనే పొందుపరచారు. 35ఏ ఆర్టికల్ వల్లే భూములపై కశ్మీరు ప్రజలకు ప్రత్యేక హక్కులు వచ్చాయి. ఇతరులు అక్కడ భూములు కొనకుండా నిషేధాలూ కొనసాగాయి. ఉద్యోగాలు జమ్మూకశ్మీర్ ప్రజలకే దక్కేలా చర్యలూ తీసుకున్నారు. ఈ నిషేధాలన్నీ ఆర్టికల్ 35ఏ వల్లే ఆనాడు కొత్తగా వచ్చాయని భావించలేం. హరిసింగ్ పాలనలోనూ అవి ఎంతోకొంత అమల్లో ఉన్నాయి. ప్రజా ఒత్తిడికి తలవొగ్గి వాటిని ఆయన ప్రవేశపెట్టారు. ఇక పాలనపరంగా చూస్తే హరిసింగ్ ప్రభుత్వం ఏ మాత్రం జనరంజకమైనది కాదు. అంతా భూస్వాముల ఆధిపత్యమే ఉండేది. పౌరహక్కుల్లేవు. రాజకీయ హక్కులు అసలే లేవు. కశ్మీర్‌తో పాటు జమ్మూ, లద్దాఖ్ ప్రాంతాల్లోనూ సంఖ్యాపరంగా అనాడు ముస్లింలే ఎక్కువగా ఉన్నా పాలనలో వారికి భాగం లేదు. కౌలుదారులుగా, కూలీలుగా, వృత్తి జీవులుగా ఉన్న వారిలో ముస్లింలే ఎక్కువ. అధిక సంఖ్యాక ప్రజలకు హక్కులు, అధికారాలు, భూసంపద పంపిణీని డిమాండ్ చేస్తూ నేషనల్ కాన్ఫరెన్స్ ఉనికిలోకి వచ్చింది. భారత్ సైన్యానికి చేదోడుగా నిలిచి ఆక్రమణదారులను తరమటానికి తోడ్పడింది. కశ్మీర్ భారత్‌లో విలీనమయ్యేలా ప్రజాభిప్రాయాన్ని మలచింది. ఎక్కడా జరగని స్థాయిలో భూసంస్కరణలను అమలుపరచింది. భూస్వాముల నుంచి లక్షల ఎకరాలను స్వాధీనం చేసుకుని రైతులకు పంచింది.

# 75 ప్రశ్నలతో కులగణన సర్వే?

ప్రజా స్వేచ్ఛ

మా ఫోన్ నెంబర్లు మీకెందుకు... మా ఆదాయం, ఆస్తులు మీరేం చేసుకుంటారు? అంటూ కులగణన సర్వేకు వెళ్లిన ఎన్యుమరేటర్లను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంటికి వెళ్లిన సిబ్బంది ముఖం మీదే తలుపులు మూసేస్తున్నారు. మరికొన్ని చోట్ల పెంపుడు కుక్కలను వదిలి ఇంట్లోకి రాకుండా అడ్డుకుంటున్నారు? ప్రజల జీవితాల్లో మార్పులకు ఈ సర్వే చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. అయితే ఈ సర్వేలో ప్రజల వ్యక్తిగత సమాచారం తీసుకొని ఏం చేస్తారని విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. కుల గణన సర్వే ఎందుకు? 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్‌ను కాంగ్రెస్ ప్రకటించింది. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చింది. అంతకుముందు 2018 ఎన్నికల్లో కులగణన చేస్తామని కూడా కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. దీంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే పేరుతో కులగణనను నవంబర్ 6 నుంచి చేపట్టింది. 26 రోజుల పాటు ఈ సర్వే సాగుతోంది. బీసీల జనాభా ఎంత ఉందనే విషయమై సమాచారం కోసం ఈ సర్వే చేస్తున్నామని చెబుతు న్నారు. కానీ, సర్వేలో ఉన్న ప్రశ్నావళిలో ఇతర ప్రశ్నలు కూడా ఉన్నాయి.




ఇక్కడే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తోంది. సర్వే ఎలా చేస్తారు? ఈ సర్వేలో 56 ప్రధాన ప్రశ్నలు ఉన్నాయి. మరో 19 అనుబంధ ప్రశ్నలున్నాయి. అంటే ప్రజలు మొత్తం 75 ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలి. పార్ట్–1 , పార్ట్ –2 కృశ్చన్లుంటాయి. ఎనిమిది పేజీల్లో సమాచారాన్ని సేకరిస్తారు. పార్ట్ –1 లో కుటుంబ యజమాని, సభ్యుల వ్యక్తిగత వివరాలకు సంబంధించిన 60 ప్రశ్నలుంటాయి. రెండో పార్ట్ లో ఆస్తులు, అప్పులకు సంబంధించిన సమాచారం



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

అడుగుతున్నారు. సమగ్ర సర్వేకు వచ్చే సిబ్బంది ఆధార్ సహా ఇతర సర్టిఫికెట్లను తీసుకోవద్దు. కులం, విద్యార్హత, వృత్తి, వార్షిక ఆదాయం, ఇంటి విస్తీర్ణం, ఇతర వివరాలను సర్వే సిబ్బంది కుటుంబ యజమాని చెప్పాలి. ప్రశ్నావళిలో ఇలాంటి ప్రశ్నలకు జవాబులు చెప్పేందుకు జనం నిరాకరిస్తున్నారు

## పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్12ప్రజా స్వేచ్ఛ

జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ,పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం,గాలికుంటు వ్యాది నివారణ టీకాల కార్యక్రమం మండలంలోని రామారం గ్రామంలో నిర్వహించారు.ఈ శిబిరంను ధమ్మన్నపేట పశువైద్యాధికారి డాక్టర్ ఎం రాజేందర్ నాయక్ ప్రారంభించి హాజరైన రైతులను ఉద్దేశించి మాట్లాడారు.లింగనిర్ధారణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుడుతాయని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ శిబిరంనకు వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ శిబిరంలో 58 పశువులు రాగా 28 ఎదకు రాని 26 దూడలకు నట్టల నివారణ మందులు 4 గెదేలకు కృత్రిమ గర్భధారణ 13 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపినట్లు తెలిపారు.గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు వేసినట్టు తెలిపారు.ఈ శిబిరంలో వి.ఏ.దీకొండ సాయిరాం,గోపాలమిత్ర సూపర్వైజర్ వై .రాజేశ్వర్ రావు,గోపాలమిత్రులు మైధం రజిత మల్లెపాక.సంపత్,సుదగోని గోపాల్, గుజ్జరి రాజు,చిలువేరి.నగేష్,గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## మహేందర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు




ప్రజా స్వేచ్ఛ

కుమ్మరి కులం నుండి న్యాయమూర్తి పదవి వరకు ఎదిగి విరమణ పొంది రాజకీయాల్లో ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొంటున్న మాజీ న్యాయమూర్తి గౌరవనీయులు శ్రీ తరిగొప్పుల మహేందర్ గారికి 60వ జన్మదిన శుభాకాంక్షలు. మీరు ఇంకెంతో ఎత్తు ఎదగాలని ఎన్నో ఉన్నత పదవులు పొందాలని మీకు ఆయురారోగ్యాలు భగవంతుడు ప్రసాదించాలని
మీ సేవలకై తెలంగాణ రాష్ట్ర సమాజం ఎదురుచూస్తున్నదని కోరుకుంటూ
**మీకు జన్మదిన హార్థిక శుభాకాంక్షలు**
కోడూరి చంద్రయ్య గౌరవ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర కుమారుల సంఘం మరియు బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు

## ఎలాంటి షరతులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలి



నర్సంపేట ఆర్సీ, నవంబర్ 12 ప్రజా స్వేచ్ఛ

తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో మంగళవారం నర్సంపేట ఆర్డిఓ కు మెమోరాండం అందజేశారు.కేంద్ర ప్రభుత్వం పత్తి సీసీఐ ద్వారా ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పత్తి వేసిన రైతులకు కన్నీళు ,,కడగండ్లు తప్పడం లేదని,మార్కెట్ పత్తిని సీసీఐకి అమ్ముదామంటే అనేక షరతులు విధించి, ఆంక్షల మూలంగా మధ్య దళారిల దోపిడీకి గురికావాల్సిన పరిస్థితి వస్తుందన్నారు.వెంటనే పత్తి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని కోరారు.

## కుల గణన సర్వేలో బీసీ కులాల మహిళలందరూ పాల్గొని ఓపికగా ప్రశ్నలకు జవాబులు ఫిలప్ చేయండి







ప్రజా స్వేచ్ఛ

బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం రాష్ట్ర మహిళ నాయకురాలు మహిళా విభాగం రాష్ట్ర కో కన్వీనర్ కుమ్మరి తోటపెల్లి బాలమణి ప్రజాపతి గారు కోరినారు మొన్న తొమ్మిదవ తేదీ నుండి మన తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న సమగ్ర కుల గణన సర్వేను విజయవంతం చేయడానికి రాష్ట్రంలోని అన్ని బీసీ కులాల మహిళ నాయకురాల్లు ఓపికగా ఇంటికి వచ్చిన ఎన్యూమరేటర్లకు పూర్తి సమాచారాన్ని అందించి సర్వేన విజయవంతం చేయవలసిందిగా బాలామణి గారు కోరుతున్నారు ఏవేవో పార్టీలు ఏదో ఒక దుష్ ప్రచారం చేస్తున్నాయి అదంతా ఆ పార్టీల కడుపు మంట తనం సమగ్ర కుల గణన సర్వే రాష్ట్రంలోని బీసీ సంఘాలన్నీ గత కొన్ని నెలలుగా పోరాటం చేయడం



వలన గౌరవనీయ ముఖ్యమంత్రి గారు ఈ సమగ్ర కుల గణన సర్వేను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మంత్రివర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము రాష్ట్రంలోని బీ సీ కులాల మహిళలు తమ పూర్తి సమాచారాన్ని అందించడంలో త్వరపడితే ఈ సర్వే తొందరగా పూర్తి అవుతుంది కాబట్టి మీ వద్దకు వచ్చిన అధికారులకు పూర్తి సమాచారం త్వర త్వరగా అందచేయగలరు సర్వేను విజయవంతం చేయగలరు ఈ కార్యక్రమంలో బీ సి కులాల ఉద్యమ పోరాట సంఘం రాష్ట్ర మహిళ నాయకురాల్లు రాష్ట్ర మహిళ విభాగం కన్వీనర్ శ్రీమతి పేరు అలేఖ్య హై కోర్టు న్యాయవాది గారు శ్రీమతి తరిగొప్పుల లక్ష్మీ మహేందర్ గారు శ్రీమతి కుమ్మరి కోడూరి లీలావతి ప్రజాపతి గారు తదితరులు పాల్గొన్నారు

# జార్ఖండ్ ఎన్నికల నగారా!

-సర్వం సిద్ధం!

ప్రజా స్వేచ్ఛ

జార్ఖండ్‌లో తొలి విడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. బుధవారం ఉదయం 7 గంటలకు ఇక్కడ పోలింగ్ ఆరంభం కానుంది. పోలింగ్ సవ్యంగా సాగడానికి కేంద్ర ఎన్నికల కమిషన్ అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. సిబ్బంది తమకు కేటాయిం చిన పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటోన్నారు. మొత్తం 81 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి జార?ండ్‌లో. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ 44. ప్రస్తుతం ఇక్కడ ప్రతిపక్షాల ఉమ్మడి కూటమి ఇండియా అధికారంలో ఉంది. జారండ్ ముక్తి మోర్చా– కాంగ్రెస్– వామపక్షాల ప్రభుత్వానికి ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ నాయక త్వాన్ని వహిస్తోన్నారు. నవంబర్ 13, 20 తేదీల్లో రెండు విడతలుగా జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్



సారథ్యంలోని ఎన్డీఏ, ఇండియా కూటమి. అధికారాన్ని నిలబెట్టుకోవ డానికి జేఎంఎం–కాంగ్రెస్–వామపక్షాలు ఈ సారి అధికారంలోకి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి తీరాలని ఎన్డీఏ ప్రయత్నాలు సాగిస్తోన్నాయి. మొత్తంగా 2.6 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకో నున్నారు. వారిలో 1.31 కోట్ల మంది పురుషులు, 1.29 కోట్ల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. కాగా 11.84 లక్షల మంది తొలిసారిగా ఓటు వేయనున్నారు. వీరిలో యువ ఓటర్ల సంఖ్య 66.84 లక్షలు. తొలి దశలో 43 నియోజక వర్గాలకు పోలింగ్ జరుగనుంది. జార?ండ్ ముక్తి మోర్చా, కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ సహా



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

మొత్తం 683 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. తమ అదృష్టా న్ని పరీక్షించుకుంటోన్నారు. వీరిలో 73 మంది మహిళా అభ్యర్థులు ఉన్నారు. తొలి విడతలో 15, 344 మంది పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసింది ఈసీ.

# నూతనంగా నిర్మిస్తున్న దేవస్థానంకు రూ. 2,00,000/- విరాళము





ప్రజా స్వేచ్ఛ

నాడు వికారాబాద్ లో నూతనంగా నిర్మిస్తున్న మార్కండేయ దేవస్థానంకు కమిట సభ్యుల అందరి సమక్షంలో రూ. 2,00,000/- (అక్షరాలా రెండు లక్షలు) cheque ను విరాళముగా శ్రీ నామాల అశోక్ ( Spl Judicial Magistrate ) గారు ఇవ్వడం జరిగినది. కమిటీ సభ్యులు అందరు కలిసి శాలువాతో శ్రీ నామాల అశోక్ గారిని సత్కరించడం జరిగింది. Spl. Judicial Magistrate గారు మాట్లాడుతూ ఇంకా కొంత మంది దాతలు ముందుకు రావలసిన అవసరం ఉంది అని శ్రీ నామాల అశోక్ గారు తెలియచేయడం జరిగినది. త్వరగా దేవాలయ నిర్మాణము పూర్తి చేయవలసిందిగా శ్రీ నామాల అశోక్ గారు కమిటీ సబ్యులకు సూచించడం జరిగింది.

## ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపటి శ్రీనివాస్ రెడ్డి కి ఆహ్వానం



రాయపర్తి, నవంబర్ 12 ప్రజా స్వేచ్ఛ

మండలంలోని శివరామాపురం గ్రామానికి చెందిన తాపీ సంఘం నాయకులు ఈ నెల 16 వ తేదీన శివరామాపురం గ్రామ సెంటర్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తాపీ సంఘం జిల్లా మహాసభ జరుగనుంది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొనాలని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ని వారి నివాసం వద్ద తాపీ సంఘము మండల అధ్యక్షుడు గబ్బేట కొమురయ్య, సంఘము నాయకులు చెడుపాక ప్రభాకర్, కృష్ణ మూర్తి, మహేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం సమావేశనికి రావాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బిసి సెల్ మండల పార్టీ అధ్యక్షుడు చెవ్వ కాశి నాథం,మాజీ సర్పంచ్ గజవెల్లి ప్రసాద్, మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి, యూసఫ్, ఎల్లస్వామి, బిక్షపతి, బాధ రవి, శివమణి తదితరులు పాల్గొన్నారు.

## నేడే వర్ధన్నపేట ఏఎంసి పాలకవర్గం బాధ్యతల స్వీకరణ

### హాజరు కానున్న ఎమ్మెల్యే,ఎంపీ,ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్



వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్12 ప్రజా స్వేచ్ఛ

వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయగా నేడు పాలక వర్గం చైర్మన్ నరుకుడు వెంకటయ్య తోపాటు వైస్ చైర్మన్,సభ్యులు బాధ్యతలు స్వీకరించనున్నారు.ఈ సందర్భంగా నరుకుడు వెంకటయ్య మాట్లాడుతూ బుధవారం మధ్యాహ్నం మూడు గంటలకు మండలంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించే కార్యక్రమానికి వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు,వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య,రాష్ట్ర ఎస్సీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నగారగారి ప్రీతమ్,టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, వర్ధన్నపేట,రాయపర్తి ఐనవోలు మండలాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలి

### నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్



నర్సంపేట ఆర్సీ,నవంబర్ 12 ప్రజా స్వేచ్ఛ

నెక్కొండ మండల కేంద్రంలో భవాని ఇండస్ట్రీస్ దుర్గా కాటన్ మిల్లులను నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు పత్తి రైతుల సాధక బాధకాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సీసీఐ అలాగే మిల్లుకు సంబంధించిన ప్రతినిధులు రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని సూచించారు.రైతులు కూడా తమ పత్తిని సిసిఐ నిబంధనల ప్రకారం తీసుకురావాలని తెలియజేశారు.మిల్లులో ఉన్న వే బ్రిడ్జిలను పరిశీలించి సక్రమంగా తూకం వేసి రైతులకు నష్టం జరగకుండా చూడాలని అన్నారు.పత్తి కొనుగోలు కేంద్రాలలో అగ్ని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సీసీఐ అధికారులకు,మిల్లు యాజమాన్యాలకు సూచించారు.

## విద్యుదాఘాతంతో రైతు వరికెల గోవర్ధన్ మృతి



నర్సంపేట ఆర్సి,నవంబర్12 ప్రజా స్వేచ్ఛ :విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన దుగ్గొండి మండలం మందపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది.ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం రోజు రైతు వరికెల గోవర్ధన్ (50) తన వ్యవసాయ భూమిలో యాసంగి పంట కోసం నీళ్లు పెట్టేందుకు వెళ్లాడు.ఈ క్రమంలో మోటారు మొరాయించడంతో ఫీజ్ లు సరిచేస్తున్న సమయంలో విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.మృతుడి కుమారుడు శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## డివిజన్ సాధనకై ప్రజా సంకల్ప దీక్షకు ఇంటికొక్కరు తరలిరండి

### -జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

ప్రజా స్వేచ్ఛ చేర్యాల

చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఈ నెల ఈనెల 30వ తేదీన జరిగే ప్రజా సంకల్ప దీక్షకు ఇంటికొకరు తరలిరావాలని జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ పిలుపునిచ్చారు. మంగళవారం నిర్వహించిన జేఏసీ సమావేశంలో జేఏసీ సభ్యులకు దీక్ష విజయవంతనికి పలు సూచనలు చేస్తూ సభ్యుల నుండి అభిప్రాయాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ డివిజన్ ఆకాంక్ష నెరవేర్చడం కోసం జరిగే ప్రజా సంకల్ప దీక్ష విజయవంతం కోసం డివిజన్ స్థాయి జేఏసీ కమిటీలు మండల స్థాయి కమిటీలు, ప్రజాసంఘాలు, కుల సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తక్షణమే బాధ్యతలు చేపట్టి దీక్ష విజయవంతనికి ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పుర్మ ఆగంరెడ్డి, కామిడి జీవన్ రెడ్డి, అంకుగారి శశిధర్ రెడ్డి, అందె అశోక్, అందె బీరయ్య, ఒగ్గు రాజు, మల్లిగారి యాదయ్య, భూమిగారి మనోహర్, ఆడెపు నరేందర్, మ్యాక మల్లేశం, బుట్టి సత్యనారాయణ, బుట్టి భిక్షపతి, ఆది శ్రీనివాస్, మంజే మల్లేశం, అవుశర్ల యాదయ్య, చెరుకు రమణా రెడ్డి, పందిళ్ల నర్సయ్య, కరెడ్ల రఘుపతిరెడ్డి, పిల్లి చంద్రం, దాసరి శ్రీకాంత్, కొండపాక భిక్షపతి, సుందరగిరి భాస్కర్, పాకాల ఇసాక్, ఈరి భూమయ్య, చందా శ్రీకాంత్, రామగళ్ల నరేష్, గోపు ఆరోగ్య రెడ్డి, బండి శ్రీనివాస్, వెంకటాద్రి, పోతుగంటి ప్రసాద్, మోకు ఉదయ్ రెడ్డి, పాస్టర్ మోజోస్, వెలుగల శ్రీనివాస్, అంబటి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### -డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



ప్రజా స్వేచ్ఛ ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

సత్తుపల్లి పట్టణ ప్రభుత్వ ఆసుపత్రి ని సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.డాక్టర్ ల తో ఆసుపత్రి లో ప్రస్తుత ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఇన్ పేషెంట్,ఔట్ పేషెంట్ వివరాలు తెలుసుకొని, ఆసుపత్రి సిబ్బంది పని తీరు,ఆసుపత్రి రికార్డ్స్ పరిశీలించారు.డెవలప్మెంట్ కమిటీ ఎండి ఫయాజ్, మోరిశెట్టి సాంబశివరావు, ఇనపనురి కుమారి ఆసుపత్రి లో అనారోగ్యం కారణం గా వచ్చిన ప్రజలను నేరుగా వారిని కలుసుకొని వారితో ఆరోగ్య వివరాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు,ఆరోగ్య శ్రీ గురించి తెలియజేసారు.వైద్యులు పూర్తి స్థాయిలో ఆసుపత్రి లో ప్రజలకు అందుబాటులో ఉంటూ,ప్రజలు ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆసుపత్రిలో నిత్యం శుభ్రతను పాటించాలని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. పేషెంట్లను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్,ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ ఫయాజ్,మొరిశెట్టి సాంబశివరావు,ఇనపనురి కుమారి,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## హమాలీల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తాం





### -రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

ప్రజా స్వేచ్ఛ: ఖమ్మం జిల్లా

పాల్వంచలో పనిచేసే హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని డీసీఎంఎస్ చైర్మన్,రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐ ఎన్ టి యు సి హమాలీ సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు.స్థానిక వర్తక సంఘం భవనంలో జరిగిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ హమాలీలు వినియోగదారులతో వ్యాపారస్తులతో సఖ్యతతో ఉండి,వారికి సహకరించాలన్నారు.హమాలీ సంఘ పరమైన సమస్యలే కాకుండా,వారి వ్యక్తిగత సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం,ఎస్ వి ఆర్ కె ఆచార్యులు,మాలోత్ కోటి,ధర్మసోత్ ఉపేందర్,హమాలీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## వివో నుంచి మరో బడ్జెట్ స్మార్ట్ ఫోన్ వివో వై18టీ..

### -ఇవీ స్పెషిఫికేషన్స్..!



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన వివో వై18టీ ఫోన్ భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. రెండు రంగుల ఆప్షన్లలో లభిస్తున్న వివో వై18టీ ఫోన్ 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరాతోపాటు డ్యుయల్ రేర్ కెమెరా కలిగి ఉంటుంది. ఈ ఫోన్ యూనీసోక్ టీ612 చిప్ సెట్, 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ కలిగి ఉంటుంది. 15వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది.వివో వై18టీ ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.9,499 పలుకుతుంది. జెమ్ గ్రీన్, స్పేస్ బ్లాక్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. ప్రస్తుతం వివో ఇండియా ఈ-స్టోర్, ఫ్లిప్‌కార్ట్ ద్వారా విక్రయాలు జరుగుతున్నాయి. వివో వై18టీ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ ఫన్ టచ్ ఓఎస్ 14 వర్షన్ పై పని చేస్తుంది. 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 269 పీపీఐ పిక్సెల్ డెన్సిటీతోపాటు 6.56 అంగుళాల హెచ్డీం (720ఐ1612 పిక్సెల్స్) ఎల్సీడీ డిస్ ప్లే కలిగి ఉంటది. 840 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కలిగి ఉంటుంది. ఈ ఫోన్ లో ర్యామ్ వర్చువల్ గా 8 జీబీ వరకూ పొడిగించుకోవచ్చు. మైక్రో ఎస్డీ కార్డు సాయంతో స్టోరేజీ కెపాసిటీ విస్తరించొచ్చు. వివో వై18టీ ఫోన్ రేర్ ఫ్లాష్ తోపాటు 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 0.08 మెగా పిక్సెల్ సెకండరీ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. బ్లూటూత్ 5.2, ఎఫ్ఎం రేడియో, జీపీఎస్, గ్లోనాస్, వై-ఫై, యూఎస్బీ టైప్ సీ పోర్ట్ కనెక్టివిటీ కలిగి ఉంటది. యాక్సెలరో మీటర్, అంబియెంట్ లైట్ సెన్సర్, ఈ-కంపాస్, మోటార్ గైరో స్కోప్, ప్రాగ్జిమిటీ సెన్సర్ తోపాటు సెక్యూరిటీ అండ్ బయో మెట్రిక్ అథంటికేషన్ కోసం సైడ్ మౌంటెడ్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటుంది. 15వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది.

# ఎయిర్ ఇండియా- విస్తారా విలీనం పూర్తి.. ఫ్లీట్‌లో 300 విమానాలు..

ఎయిర్ ఇండియాలో విస్తారా ఎయిర్‌లైన్ విలీనం పూర్తయ్యింది. ఈ మేరకు రెండు విమానయాన సంస్థలు విలీన ప్రక్రియ పూర్తయినట్లుగా అధికారిక ప్రకటన విడుదల చేశాయి. ఎయిర్ ఇండియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ క్యాంప్‌బెల్ విల్సన్ స్పందిస్తూ.. ఎయిర్ ఇండియా గ్రూప్ ప్రైవేటీకరణ తర్వాత ఎయిర్‌లైన్‌తో విస్తారా విలీన దశను పూర్తి చేసిందని పేర్కొన్నారు. ఎయిర్ ఇండియా మంగళవారం పూర్తి సర్వీస్ క్యారియర్ విస్తారాతో విలీనాన్ని పూర్తి చేసిందని, ఇంటిగ్రేటెడ్ ఎంటీటీ 90 గమ్యస్థానాలను కలుపుతూ 5,600 వారానికి పైగా విమానాలను నడుపుతుందని పేర్కొంది. ఈ విలీనంతో విస్తరించిన ఎయిర్ ఇండియాలో సింగపూర్ ఎయిర్‌లైన్స్ వాటా 25.1 శాతానికి పెరగనుంది. ఎయిర్ ఇండియా గ్రూప్.. ఎయిర్ ఇండియా, విస్తారా మధ్య ఆపరేషనల్ ఇంటిగ్రేషన్, చట్టపరమైన విలీనాన్ని పూర్తి చేసి ఓ పెద్ద పూర్తిస్థాయి సర్వీస్ క్యారియర్‌ను సృష్టించిందని.. ప్రైవేటీకరణ అనంతర ప్రయాణంలో ఓ ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందని కంపెనీ పేర్కొంది. అక్టోబర్ ఒకటిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఏఐఎక్స్




కనెక్ట్ (గతంలో ఎయిర్ ఏషియా ఇండియా) ఖర్చుతో కూడిన ఎయిర్‌లైన్స్ అని కంపెనీ ప్రకటనలో పేర్కొంది. విస్తారా అనేది టాటా, సింగపూర్ ఎయిర్‌లైన్స్ జాయింట్ వెంచర్. ఎయిర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ క్యాంప్‌బెల్ విల్సన్ మాట్లాడుతూ ఈ విలీనం ఎయిర్ ఇండియా గ్రూప్ ప్రైవేటీకరణ అనంతరం పునర్నిర్మాణ దశను పూర్తి చేసిందని, ఇది ముఖ్యమైన మైలురాయి అని పేర్కొన్నారు. గత రెండేళ్లలో నాలుగు ఎయిర్‌లైన్స్‌లోని నాలుగు బృందాలు వీలైనంత వాటారుదాలతో కలిసి ప్రయాణికులకు సేవలందించాయని పేర్కొన్నారు. టాటా గ్రూప్ జనవరి 2022లో ప్రభుత్వం నుంచి నష్టాల్లో ఉన్న ఎయిర్ ఇండియాను కొనుగోలు చేసింది. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా, విస్తారా ఎయిర్‌లైన్స్‌ను విలీనం చేసుకుంది. విస్తారా విలీనం తర్వాత భారత్ అతిపెద్ద ఇంటర్నేషనల్ క్యారియర్‌గా, దేశీయ రెండో అతిపెద్ద సంస్థగా నిలిచింది. టాటా గ్రూప్ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సైతం ఉన్నది. అక్టోబర్ ఒకటిన ఏఐఎక్స్ కనెక్ట్‌ని విలీనం చేసుకున్నది. ఎయిర్ ఇండియా 80 నారో బాడీ, 60 వైడ్ బాడీ ఎయిర్‌క్రాఫ్ట్‌లను కలిగి ఉండగా, విస్తారా 63 నారో బాడీ, ఏడు వైడ్‌బాడీ విమానాలను ఉన్నాయి. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ 90 నారో బాడీ విమానాలను ఉన్నాయి. ఎయిర్ ఇండియా గ్రూప్‌కి 300 విమానాలు ఉండగా.. 103 గమ్యస్థానాలకు సేవలు అందిస్తున్నది.

# చట్టాలకు కట్టుబడే పనిచేస్తున్నాం

**-సీసీఐ విచారణపై జొమాటో, స్విగ్గీ**

కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) చేస్తున్న దర్యాప్తును మీడియాలో వస్తున్న వార్తలు తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ యాప్స్ జొమాటో, స్విగ్గీ తెలిపాయి. నిబంధనల్ని పాటించకుండా వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్నారన్న కేసులో ఇంకా సీసీఐ ఏ తుది ఆదేశాలూ ఇవ్వలేదని స్పష్టం చేశాయి. తాము దేశీయ చట్టాలను అనుసరించే పనిచేస్తున్నామని జొమాటో




పేర్కొనగా, స్థానిక నిబంధనలకు కట్టుబడి ఉన్నామని స్విగ్గీ వెల్లడించింది. కొన్ని రెస్టారెంట్ భాగస్వాములకు ప్రాధాన్యతనిస్తూ జొమాటో, స్విగ్గీ వ్యవహరిస్తున్నాయని, ఇది మార్కెట్‌లో పోటీ వాతావరణాన్ని దెబ్బతీస్తున్నదంటూ సీసీఐకి నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఫిర్యాదు చేసింది. దీనిపై 2022 ఏప్రిల్‌లో విచారణకు సీసీఐ ఆదేశించింది

# స్వేచ్ఛ ఉండే ఫ్రాంచైజీకి ఆడాలనుకుంటున్నా'.. రాహుల్ కామెంట్స్ వైరల్

ఈసారి ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలంలో అత్యధిక ధర పలికే వాళ్లలో కేఎల్ రాహుల్ ఒకడు. గత సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ అయిన రాహుల్ వేలంలో రికార్డు ధరకు అమ్ముడయ్యే అవకాశముంది. లక్నో ఫ్రాంచైజీ యజమాని సంజీవ్ గొయెంకా పొసగక బయటికొచ్చేసిన రాహుల్ తొలిసారి తన భవిష్యత్ గురించి స్పందించాడు. ఇంతకుముందులా ఒత్తిడితో కూడిన వాతావరణంలో కాకుండా స్వేచ్ఛగా ఉండే ఫ్రాంచైజీకి ఆడాలని అనుకుంటున్నానని రాహుల్ తెలిపాడు.'ఐపీఎల్‌ను కొత్తగా ఆరంభించడంతో పాటు నాకున్న అవకాశాల్ని ఉపయోగించుకోవాలని అనుకుంటున్నా. అంతేకాదు నాకు స్వేచ్ఛ లభించే ఫ్రాంచైజీలో ఆడాలని ఉంది. జట్టు వాతావరణం సౌకర్యంగా ఉంటుందో అక్కడ ఉండాలని ఉంది. కొన్నిసార్లు మనం కొన్నింటికి దూరం కావాల్సి ఉంటుంది. మనకు ఏది మంచిదో




అదే చేయాల్సి వస్తుంది' అని రాహుల్ వెల్లడించాడు.తద్వారా లక్నో యజమాని సంజీవ్ గొయెంకా తీరును పరోక్షంగా రాహుల్ విమర్శించాడు. అయితే.. విజయకాంక్ష కలిగిన వాళ్లే మాకు కావాలి అంటూ సంజీవ్ తమ రిటైన్ జాబితాను ప్రకటించడం గమనార్హం. 18వ సీజన్ మెగా వేలం కోసం రాహుల్ రూ.2 కోట్ల కనీస ధరకు పేరు రిజిష్టర్ చేసుకున్న విషయం తెలిసిందే. నవంబర్ 24, 25వ తేదీల్లో సౌదీ అరేబియాలోని జెడ్డా వేదికగా వేలం జరుగనుంది.పీఎల్ 18వ సీజన్ కోసం లక్నో ఫ్రాంచైజీ చిచ్చరపిడుగు నికోలస్ పూరన్ ను తొలి ప్రాధాన్యంగా అట్టిపెట్టుకుంది. పూరన్‌కు రూ.21 కోట్లు చెల్లించేందుకు సిద్ధమైంది. పేస్ సంచలనం మయాంక్ యాదవ్ , యువ స్పిన్నర్ రవి బిష్ణోయ్‌లతో పాటు అన్‌క్యాప్డ్ ప్లేయర్లుగా ఆకాశ్ బదొని, పేసర్ మొహ్సిన్ ఖాన్‌లు జట్టుతో కొనసాగనున్నారు.

**ప్లే ఆఫ్స్‌కే పరిమితం** కఎల్ రాహుల్ సారథ్యంలో లక్నో ప్లే ఆఫ్స్‌కే పరిమితం అయింది. మోకాలి గాయం కారణంగా 16వ సీజన్ నుంచి మధ్యలోనే వైదొలిగిన రాహుల్.. 17వ సీజన్‌లో పెద్దగా రాణించలేదు. అతడి కెప్టెన్సీ కూడా ఫ్రాంచైజీని మెప్పించలేదు.

# భారతదేశంలో ఆపిల్ టార్గెట్ ఫిక్స్..

యాపిల్ కంపెనీ దాని ముఖ్య సరఫరాదారుల సహకారంతో 2026-27 ఆర్థిక సంవత్సరం నాటికి గ్లోబల్ ఐఫోన్ ఉత్పత్తి పరిమాణంలో 32 శాతం భారత్‌లో సమీకరించడానికి ప్రతిష్టాత్మకంగా పని చేస్తుంది. భారతదేశంలో అందుబాటులో ఉన్న ప్రొడక్షన్-లింక్డ్ ఇన్సెంటివ్ పథకం ద్వారా 2027 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి భారతదేశంలో ఐఫోన్‌ల ఉత్పత్తి విలువను 34 బిలియన్ల డాలర్లకు మించి పెంచే సామర్థ్యంతో పని చేస్తామని ఆపిల్ ప్రతినిధులు చెబుతున్నారు. గ్లోబల్ ఐఫోన్ విక్రయాలు 2023-24 స్థాయిలకు అనుగుణంగా ఉంటే ప్రపంచ స్మార్ట్‌ఫోన్ ఉత్పత్తి ల్యాండ్‌స్కేప్‌లో భారతదేశ స్థానాన్ని బలోపేతం చేస్తుంది. ఆపిల్ ప్రస్తుత ఉత్పత్తి విలువ 2023-24 ఆర్థిక సంవత్సరానికి భారతదేశం ప్రపంచ ఐఫోన్ ఉత్పత్తి పరిమాణంలో సుమారు 12-14 శాతం వాటాను అందించింది2025 ఆర్థిక సంవత్సరంలో ఈ విలువ 18 బిలియన్ల డాలర్లకు



పెరుగుతుందని నిపుణులు అంచనా వేశారు. అలాగే మార్కెట్ విలువ 27 బిలియన్ల డాలర్లకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొదటి అర్ధ భాగంలో మాత్రమే 9 బిలియన్ల డాలర్ల ఫ్రైట్-ఆన్-బోర్డ్ ఉత్పత్తి విలువను అంచనా వేశారు . ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి ప్రపంచ ఐఫోన్ ఉత్పత్తి పరిమాణంలో భారతదేశం 17-18 శాతంగా ఉంది. అలాగే ఉత్పత్తి విలువ పరంగా 14 శాతం వాటాను కలిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఐఫోన్ సక్సెస్ మోడల్ అయిన ఐఫోన్ 16 సిరీస్ ఫోన్లను ఎక్కువగా భారతదేశంలో ఉత్పత్తి చేస్తున్నందున ఉత్పత్తి విలువతో పాటు అమ్మకపు విలువ ఈ ఆర్థిక సంవత్సరంలో అధికంగా ఉంది. ఆపిల్‌తో పాటు ఆ కంపెనీ సరఫరాదారులతో భారతదేశ ప్రభుత్వ చర్యలు ఈ ప్రతిష్టాత్మక ఉత్పత్తి లక్ష్యాలను సులభతరం చేశాయి. అలాగే ఆపిల్ ఉత్పత్తుల తయారీ పర్యావరణ వ్యవస్థకు సహాయక వాతావరణాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. పీఎల్ఐ పథకం కింద భారతదేశంలో ఐఫోన్ అసెంబ్లీని పెంచే ఈ చర్యలు మేక్ ఇన్ ఇండియా చొరవకు అనువుగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. భారతదేశాన్ని ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ కేంద్రంగా ఉంచడానికి ఆపిల్ చర్యలు దోహదం చేస్తాయని పేర్కొంటున్నారు.

# స్పోర్ట్స్

## పీసీబీకి దిమ్మదిరిగే షాక్.. దక్షిణాఫ్రికాలో చాంపియన్స్‌ట్రోఫీ..!




వచ్చే ఏడాది జరుగబోయే చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై ఉత్కంఠ కొనసాగుతోంది. భారత జట్టును పాకిస్థాన్‌కు పంపబోమని భారత క్రికెట్ నియంత్రణ మండలి స్పష్టం చేసిన నేపథ్యంలో నవంబర్ 11న జరగాల్సిన మెగా టోర్నీ ఈవెంట్‌ను ఐసీసీ రద్దు చేసింది. దాంతో, అసలు ఏం జరుగుతోందో? తెలియని గందరగోళ పరిస్థితి ఏర్పడింది. చాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై అనిశ్చితికి తెరదించే ప్రయత్నాల్లో మునిగిన ఐసీసీ మరో కీలక నిర్ణయం తీసుకుంది.ఈసారి చాంపియన్స్ ట్రోఫీ సజావుగా సాగాలంటే హైబ్రిడ్ మోడల్ ఒక్కటే మార్గమని ఐసీసీ భావిస్తోంది. ఒకవేళ అందుకు కూడా పీసీబీ అంగీకరించకంటే వేదికను తరలించేందుకు సిద్ధమవుతోంది. బంగ్లాశ్‌లో అల్లర్ల కారణంగా మహిళల టీ20 వరల్డ్ కప్‌ను యూఏఈలో జరిపినట్టే.. చాంపియన్స్ ట్రోఫీ వేదికను దక్షిణాఫ్రికాకు తరలించే ఆలోచనలో ఉంది ఐసీసీ. ఒకవేళ అదే జరిగితే సొంతగడ్డపై పూర్తి స్థాయిలో ఐసీసీ ట్రోఫీ జరిపి తీరాలనుకుంటున్న పీసీబీకి దిమ్మదిరిగే షాక్ తగిలినట్టే.షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది చాంపియన్స్ ట్రోఫీ పాకిస్థాన్‌లోనే జరగాలి. ఫిబ్రవరి 19 నుంచి మార్చి 19 వరకూ సాగే టోర్నీ కోసం ఆ దేశ క్రికెట్ బోర్డు అన్ని ఏర్పాట్లు చేస్తోంది. కానీ, భద్రత కారణాల రీత్యా భారత జట్టును పాక్‌కు పంపేందుకు బీసీసీఐ ససేమిరా అంటోంది. ఈ పరిస్థితుల్లో తటస్థ వేదికపై టీమిండియా మ్యాచ్‌లు నిర్వహించడం తప్ప మరో దారి కనిపించడం లేదు. అయితే.. హైబ్రిడ్ మోడల్‌కు తాము అంగీకరించబోమని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ స్పందించాడు. నఖ్వీ మీడియాతో మాట్లాడిన రెండు రోజులకే హైబ్రిడ్ మోడల్‌కే తాము మొగ్గు చూపుతున్నామంటూ ఐసీసీ సంకేతాలివ్వడం విశేషం.



# పసుపు పచ్చ చీరలో మతిపోగొడుతోన్న మీనాక్షి


ప్రస్తుతం టాలీవుడ్ లో ఎక్కువగా వినిపిస్తున్న పేరు మీనాక్షి చౌదరి. రోజు రోజుకు క్రేజ్ పెంచుకుంటూ దూసుకుపోతుంది ఈ ముద్దుగుమ్మ. ఇచ్చట వాహనములు నిలుపరాదు అనే సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు పరిచయం అయ్యింది ఈ వయ్యారి భామ. మోడల్, సినిమా నటి. ఆమె 2018లో ఫెమినా మిస్ ఇండియాగా, మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ ఫస్ట్ రన్నరప్‌గా నిలిచింది ఈ బ్యూటీ.. ఆతర్వాత 2021లో విడుదలైన 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' సినిమాతో హీరోయిన్?గా ఎంట్రీ ఇచ్చింది. ఆతర్వాత మాస్ రాజా రవితేజ నటించిన ఖిలాడి సినిమాలో కనిపించింది. ఈ సినిమాలో నటనతో పాటు అందంతోనూ ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆతర్వాత ఈ అమ్మడి పేరు మారు మ్రోగింది. ఆ తర్వాత వరుసగా ఆఫర్స్ అందుకుంటుంది. హిట్: ది సెకండ్ కేస్, గుంటూరు కారం, లక్కీ భాస్కర్, గోట్ , మట్కా, మెకానిక్ రాకీ సినిమాలు చేసింది. వీటిలో మట్కా, మెకానిక్ రాకీ సినిమాలు త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఇలా వరుస సినిమాలతో దూసుకుపోతోంది. తెలుగులోనే కాదు గోట్ సినిమాతో తమిళ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ చిన్నది అక్కడ కూడా వరుసగా ఆఫర్స్ అందుకుంటుంది. ఇక సోషల్ మీడియాలో రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను కవ్విస్తుంది మీనాక్షి



# పుష్ప-2 ఐటమ్ సాంగ్‌లో శ్రీలీల..

## ఎంత రెమ్యునరేషన్ తీసుకుందో తెలుసా..?

అలాగే, పుష్ప ద రైజ్‌లో సమంత రెమ్యునరేషన్‌తో పోలిస్తే శ్రీలీలకు ఇచ్చింది 60శాతం తక్కువ. పుష్ప-1లో సమంత ఊ అంటావా అనే ఐటమ్ సాంగ్‌లో నటించింది. ఈ సాంగ్‌కు రూ.5కోట్లు పారితోషకం తీసుకున్నట్లు సమాచారం. అయితే, పుష్ప-2లో ఐటమ్ సాంగ్ కోసం మొదట బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్‌లోని మేకర్స్ సంప్రదించారు. అయితే, ఆమె రూ.5కోట్ల రెమ్యునరేషన్ డిమాండ్ చేసిందని టాక్ వినిపించింది. దాంతో నిర్మాతలు శ్రీలీలను సంప్రదించగా ఓకే చెప్పిందని తెలుస్తున్నది. ఇదిలా ఉండగా..ఈ నెల 17న పాట్నాలో ట్రైలర్ లాంచ్‌ని నిర్వహించనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఇక మూవీ షూటింగ్‌కు చివరి దశకు చేరగా.. ఆ తర్వాత మూవీ ప్రమోషన్స్‌ని నిర్వహించనున్నారు. పుష్ప-2లో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తున్నది. ఫహాద్ ఫాజిల్, రావు రమేశ్, సునీల్, అనసూయ భరద్వాజ్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా.. సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్స్‌పై నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. డిసెంబర్ 5న మూవీ విడుదలవనున్నది. అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో తెరకెక్కుతున్న మూవీ పుష్ప-2. ప్రస్తుతం ఈ మూవీపై భారీగా అంచనాలున్నాయి. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన పుష్ప ద రైజ్ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. రెండో పార్ట్ పుష్ప ద రూల్ ఈ ఏడాది డిసెంబర్ 5న విడుదల కానున్నది. ఇక మూవీలో ఓ స్పెషల్ సాంగ్‌లో అల్లు అర్జున్‌తో కలిసి యంగ్ బ్యూటీ శ్రీలీల స్టెప్పులు వేయనున్నది. ఐటమ్ సాంగ్‌తోకు మరింత శోభను తీసుకువచ్చేందుకు దర్శక నిర్మాతలు ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే ఐటమ్ సాంగ్ షూటింగ్‌కు సంబంధించిన ఫొటోలు వైరల్ అయ్యాయి. ఇక ఐటమ్ సాంగ్ కోసం శ్రీలీల రూ.2కోట్ల పారితోషకం తీసుకున్నట్లు టాక్. కన్నడ బ్యూటీ గతంలో నటించిన గుంటూరు కారం మూవీ రెమ్యునరేషన్‌తో పోలిస్తే చాలా తక్కువ. మహేశ్ బాబుతో కలిసి నటించిన మూవీకి రూ.4కోట్లు వసూలు చేసినట్లు సమాచారం.




# పీరియాడిక్ కథలో అనన్య

సాయిదుర్గతేజ్ కథానాయకుడిగా ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఓ చిత్రాన్ని రూపొందిస్తున్న విషయం తెలిసిందే. రోహిత్ కేపీ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. కె.నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి నిర్మాతలు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో అనన్య నాగళ్ల ఓ కీలక పాత్రను పోషించనుందిసోమవారం ఆమె ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. 'కథాగమనంలో అనన్య నాగళ్ల పాత్ర చాలా కీలకంగా ఉంటుంది. హై ఇంటెన్సిటీ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిస్తున్నా ఈ సినిమాలో సాయిదుర్గతేజ్ పాత్ర మునుపెన్నడూ చూడని విధంగా ఉంటుంది. పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం' అని చిత్రబృందం పేర్కొంది. ఐశ్వర్యలక్ష్మి, జగపతిబాబు, శ్రీకాంత్, సాయికుమార్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: బి.అజనీష్ లోక్‌నాథ్, రచన-దర్శకత్వం: రోహిత్ కేపీ.

# బలగం బ్యూటీ సైలెంట్ అయ్యింద

కావ్య కళ్యాణ్ రామ్.. ఈ చిన్నదాని గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా పలు తెలుగు సినిమాల్లో నటించి మెప్పించింది కావ్య కళ్యాణ్ రామ్. చాలా మంది స్టార్ హీరోల సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ గా చేసిందిస్నేహమంటే ఇదేరా, గంగోత్రి, ఠాగూర్, అడవి రాముడు, విజయేంద్ర వర్మ, బాలు, బన్నీ, సుభాష్ చంద్ర బోస్, పాండు రంగడు, ఉల్లాసంగా ఉత్సాహంగా తదితర సినిమాల్లో కావ్య నటించింది. ఇక ఇప్పుడు హీరోయిన్ గా మారింది. ఈముద్దుగుమ్మ 2022లో వచ్చిన మసూద సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా హిట్ అయినప్పటికీ కావ్య రోల్ కు తగిన ప్రాధాన్యం లేకపోవడంతో ఆమెకు పెద్దగా గుర్తింపు రాలేదు. ఆతర్వాత బలగం సినిమా చేసింది.బలగం సినిమా మంచి విజయాన్ని అందుకుంది. దాంతో ఈ బ్యూటీకి మంచి గుర్తింపు వచ్చింది. బలగం సినిమా తర్వాత ఉస్తాద్ అనే సినిమా చేసింది.కానీ ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ ముద్దుగుమ్మ కొత్త సినిమాను అనౌన్స్ చేయలేదు. కానీ సోషల్ మీడియాలో ఫొటోలతో కవ్విస్తుంది. తాజాగా ఈ అమ్మడు వెకేషన్స్ లో ఎంజాయ్ చేస్తున్న ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.





# షూటింగ్‌లో స్పృహ తప్పి పడిపోయిన సమంత..

స్టార్ హీరోయిన్ సమంత చాలా కాలం తర్వాత తన స్క్రీన్ మీదకొచ్చింది. ఏడాది పాటు సినిమాలకు దూరంగా ఉంటున్న ఈ అమ్మడు తాజాగా సిటాడెల్ అనే వెబ్ సిరీస్ తో ప్రేక్షకులను పలకరించింది. తెలుగులో స్టార్ హీరోయిన్ గా రాణించిన సామ్.. తమిళ్, హిందీ భాషల్లోనూ అవకాశాలు అందుకుంటూ దూసుకుపోతోంది. మాయోసైటిస్ కారణంగా సినిమాలకు బ్రేక్ ఇచ్చిన సామ్ ఇప్పుడు తిరిగి బిజీ కానుంది. ఇక హిందీలో ఇప్పటికే ఫ్యామిలీ మ్యాన్ 2 సిరీస్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు సిటాడెల్ సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సిటాడెల్ సిరీస్ లో వరుణ్ ధావన్ హీరోగా నటించాడు. యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ వెబ్ సిరీస్ ప్రేక్షకులను అలరిస్తోంది.సమంత ఈ సిరీస్ లో మరోసారి బోల్డ్ గా నటించి మెప్పించింది. ఈ సిరీస్ ప్రమోషన్స్ లో మూవీ టీమ్ బిజీగా ఉంది. కాగా బాలీవుడ్ హీరో వరుణ్ ధావన్ సామ్ గురించి.. సిటాడెల్ సిరీస్ షూటింగ్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. కాగా సినిమా షూటింగ్ లో సమంత స్పృహతప్పి పడిపోయిందని తెలిపాడు వరుణ్. సామ్ పడిపోవడంతో అందరూ ఒక్కసారిగా షాక్ అయ్యారని వరుణ్ తెలిపాడు.షూటింగ్ లో భాగంగా రెండు గంటల పాటు నటిస్తుండగా సమంత స్పృహతప్పి పడిపోయిందని తెలిపాడు వరుణ్. ఇది చూసిన తనకు కంగారు వచ్చిందని.. వెంటనే ఆమెను లేపి షూటింగ్ క్యాన్సిల్ చేసుకోమని చెప్పాడట

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492